# MKR GOVT. DEGREE COLLEGE

*(Accredited with B++ Grade by NAAC, ISO 9001-2015)*

**Affiliated to Mahatma Gandhi University**

**DEVARAKONDA, NALGONDA, TELANGANA**

# *A REPORT*

## *ON*

# *Student study projects-2018-19 to 2022-23*

*ORGANIZED*

*BY*

## DEPARTMENT OF TELUGU

# MKR GOVT. DEGREE COLLEGE

*(Accredited with B++ Grade by NAAC, ISO 9001-2015)*

**Affiliated to Mahatma Gandhi University**

## DEVARAKONDA, NALGONDA, TELANGANA

**Student study project carried out by department of Telugu during the last five academic years 2018-19 to 2022-23**

| SL. No | Title of the student study project | Academic year |
|---|---|---|
| 1 | Telugu Dinapatrikala sampadakeeya paigiloni sahitya vyasalu-parishilana | 2022-23 |
| 2 | Devarakonda Devalayalu samsruthi sampradayalu pratyekka adyayanam | 2021-22 |
| 3 | Matrubhashalo bodhanalu | 2021-22 |
| 4 | Adhyayana samagree-sandhi | 2020-21 |
| 5 | Devarakonda Prantha-Kolatam | 2019-20 |
| 6 | Plato-Dr.A.P.J. Kalam Jeevitha Charitralu- Oka Parishilana | 2018-19 |
| 7 | Valugoda satyanaranana sahityam | 2018-19 |

# MKR GOVT. DEGREE COLLEGE

*(Accredited with B++ Grade by NAAC, ISO 9001-2015)*

**Affiliated to Mahatma Gandhi University**

**DEVARAKONDA, NALGONDA, TELANGANA**

# *A REPORT*

## *ON*

**Student study project on Telugu Dinapatrikala sampadakeeya paigiloni sahitya vyasalu-parishilana**

**Academic Year 2022-23**

*ORGANIZED*

*BY*

## DEPARTMENT OF TELUGU

# MKR GOVERNMENT DEGREE COLLEGE DEVARAKONDA

## NALGONDA 508248

(Accredited with B ++ Grade by NAAC)

# Departement of Telugu

2022-2023

NAME OF THE SUPERVISOR

G.Kotaiah Lecturer in Telugu

జిజ్ఞాస పరిశోధక విద్యార్థుల నివేదిక

మునగాల కొండల్ రావు ప్రభుత్వ డిగ్రీ కళాశాల దేవరకొండ , నల్లగొండ.

# CERTIFICATE (ధ్రువీకరణ పత్రం )

Certified that this is an original project Telugu under taken by the students detailed below under my supervision.

అంశం :- "తెలుగు దినపత్రికల సంపాదకీయ పేజీలోని సాహిత్య వ్యాసాలు -పరిశీలన "

| S .NO | H.T.NO | NAME OF THE STUDENT | GROUP | YEAR |
|---|---|---|---|---|
| 1. | 20044026445036 | జె . ప్రేమ్ కుమార్ | బి . జెడ్ . సి | తృతీయ |
| 2. | 20044026468018 | ఎస్ . సురేందర్ | యం.పి. సియస్ | తృతీయ |
| 3. | 20044026405039 | వి . మహేష్ | బి. కామ్ | తృతీయ |
| 4. | 20044026445017 | యం . క్రాంతి కుమార్ | బి . జెడ్ . సి | తృ తీయ |
| 5. | 20044026445019 | ఎస్. సాయికుమార్ | బి . జెడ్ . సి | తృతీయ |

ChRamaRaj

# తెలుగు దినపత్రికలలోని సంపాదకీయ పేజీ సాహిత్య వ్యాసాలు

## పరిశోధక వ్యాస సమర్పకులు

| S .NO | H.T.NO | NAME OF THE STUDENT | GROUP | YEAR |
|---|---|---|---|---|
| 1. | 20044026445036 | జె . ప్రేమ్ కుమార్ | బి . జెడ్ . సి | తృతీయ |
| 2. | 20044026468018 | ఎన్ . సురేందర్ | యం.పి. సియస్ | తృతీయ |
| 3. | 20044026405039 | వి . మహేష్ | బి. కామ్ | తృతీయ |
| 4. | 20044026468017 | యం . క్రాంతి కుమార్ | బి . జెడ్ . సి | తృతీయ |
| 5. | 20044026445019 | ఎన్. సాయికుమార్ | బి . జెడ్ . సి | తృతీయ |

**DEPARTMENT OF TELUGU**

**M.K.R GOVERNAMENT DEGREE COLLEGE**

**(Accredited with B ++ Grade by NAAC)**

**DEVARAKONDA**

**2022 - 202**

## DECLARATION (ప్రకటన)

This is to declare that the Student Project titled తెలుగు దినపత్రిక సంపాదకీయ పేజీలోని సాహిత్య వ్యాసాల పరిశీలన is an original work carried out by us under the Supervision of Mr. G Kotaiah Lecture in Telugu of the college and that the project has not been submitted to University/Organization earlier.

| S .NO | H.T.NO | NAME OF THE STUDENT | GROUP | YEAR |
|---|---|---|---|---|
| 1. | 20044026445036 | జె . ప్రేమ్ కుమార్ | బి . జెడ్ . సి | తృతీయ |
| 2. | 20044026468018 | ఎన్ . సురేందర్ | యం.పి. సియస్ | తృతీయ |
| 3. | 20044026405039 | వి . మహేష్ | బి. కామ్ | తృతీయ |
| 4. | 20044026445017 | యం . క్రాంతి కుమార్ | బి . జెడ్ . సి | తృ తీయ |
| 5. | 20044026405105 | ఎన్. సాయికుమార్ | బి . జెడ్ . సి | తృతీయ |

# INDEX (విషయ సూచిక)



| S.NO. | TOPIC | PAGE NO |
|---|---|---|
| 1. | విద్యార్థుల నివేదిక పత్రం | 2 |
| 2. | ధృవీకరణ పత్రం | 3 |
| 3. | ప్రకటన | 4 |
| 4. | విషయ సూచిక | 5 |
| 5. | పరిచయం | 6-7 |
| 6. | పరిశోధన పత్ర లక్ష్యం – ఉద్దేశాలు | 7 |
| 7. | పరిశోధన పద్ధతి | 8 |
| 8. | పరిశోధన ఆవశ్యకత | 8 |
| 9. | విషయ విశ్లేషణ | 9 -18 |
| 10. | ముగింపు | 18 |

**పరిచయం**: జోహన్నెస్ జెన్స్ ఫ్లెష్ జూన్లాడెన్ గుటెన్ బర్గ్ అనే హస్త కళాకారుడు ముద్రణా యంత్రాన్ని 1439లో కనిపెట్టాడు. అప్పటినుండి పత్రికలు అందుబాటులోకి రావడం జరిగింది. ఈ పత్రికలు దినపత్రికలు ,వారపత్రికలు ,పక్షపత్రికలు, మాసపత్రికలు, అర్ధ వార్షిక పత్రికలు ,వార్షిక పత్రికలు ఇలా రకరకాల పత్రికలు అందుబాటులోనికి రావడం జరిగింది. తొలి తెలుగు పత్రిక ఆంధ్రపత్రిక దీని వ్యవస్థాపకులు కాశీనాధుని నాగేశ్వరరావు గారు ఈ పత్రిక 1908 లో ఆరంభమైంది ఆ తర్వాత తెలుగు పత్రిక రంగం చాలా అభివృద్ధి చెందింది . జనవరి జూన్ 2018 ఏబిసి గణాంకాల ప్రకారం ఏబిసి సభ్య తెలుగు దినపత్రికలు ఈనాడు సాక్షి ఆంధ్రజ్యోతి 64 సంచికలతో 3,53,0263 కాపీలు పంపిణీ చేయబడుతున్నాయి . మాధ్యమాలు రెండు రకాలు ఒకటి ప్రింట్ మీడియా రెండు ఎలక్ట్రానిక్ మీడియా ప్రింట్ మీడియా పత్రికలు.

**దినపత్రికలు**:

రోజుకు ఒక సంచికగా వెలువడే పత్రికలను దినపత్రికలుగా వ్యవహరిస్తారు సాధారణంగా వార్తాపత్రికలు దినపత్రికలుగా వెలువడుతుంటాయి.

ప్రస్తుతం తెలుగు దినపత్రికలుగా ఈనాడు , సాక్షి, ఆంధ్రజ్యోతి , వార్త , ఆంధ్రభూమి, ఆంధ్రప్రభ ,విశాలాంధ్ర, ప్రజాశక్తి వంటివి పేరొందాయి . తెలుగు పత్రికల చరిత్రలో తొలుత ఆంధ్రపత్రిక కృష్ణపత్రిక నమస్తే తెలంగాణ వంటివి నడిచాయి. వీటిలో కృష్ణపత్రిక మరలా ప్రారంభమైంది. చాలా వరకు దినపత్రికలు ఉదయం వస్తుంటాయి. సమాచార వ్యవస్థ వేగంగా లేని రోజుల్లో ఉదయం రావాల్సిన పత్రికలు మధ్యాహ్నం పాఠకుని చేతికి అందేవి. వీటిని అధిగమించి దినపత్రికలు మిగిలిన పత్రికల్ని వెనక్కి నెట్టాయి . ఈ దినపత్రికల్లో వచ్చే సంపాదకీయ వ్యాసాలు పత్రికలకు ఆత్మ వంటివిగా మనం భావించవచ్చు. తెలుగు సాహిత్య చరిత్రలో వ్యాసాలకు ముఖ్య స్థానం ఉన్నది . ఒక విషయాన్ని వివరంగా విస్తరించి రాయడమే వ్యాసం.

**పరిశోధన పత్ర లక్ష్యం ఉద్దేశాలు:** తెలుగు దినపత్రికలను అధ్యయనం చేయడం చాలా ఉపయుక్తకరం. మన జీవితాన్ని ప్రభావితం చేసే శక్తి పత్రికలకు ఉంటుంది . కాబట్టి విద్యార్థిని విద్యార్థులందరూ ప్రతిరోజు దినపత్రికల్లో వచ్చే వార్తాంశాలనే కాకుండా సంపాదకీయ పేజీలో వచ్చే వ్యాసాలను అధ్యయనం చేయాల్సిన అవసరం ఉంది . ముఖ్యంగా సివిల్ సర్వీసెస్ ,గ్రూప్స్ మొదలైన పోటీ పరీక్షలకు సన్నద్ధమయ్యే విద్యార్థులకు చాలా ఉపయోగపడుతుంది .

ఈ వ్యాసాలను ప్రతిరోజు అధ్యయనం చేయడం ద్వారా అనేక విషయాల మీద అవగాహన కలుగుతుంది. తద్వారా భవిష్యత్తులో ఉన్నతమైన లక్ష్యాలను నిర్దేశించుకొని ఉన్నతమైన స్థాయిని పొందే ఆస్కారం ఉంటుంది . సాహిత్య వ్యాసాలను అధ్యయనం చేయడం ద్వారా ఉన్నతమైన విలువలే కాకుండా ఉన్నత స్థానాన్ని పొంది మహోన్నతమైన వ్యక్తులుగా స్థిరపడి, సమాజాన్ని ప్రభావితం చేసి , ఆరోగ్యవంతమైన సమాజానికి బాటలు వేయగలరు.

**పరిశోధన పద్ధతి:**

మేము ఈ పరిశోధన పత్రాన్ని రెండు పద్ధతులుగా ఎంచుకోవడం జరిగింది . మొదటిది ప్రాథమిక సమాచార సేకరణ రెండవది సెకండరీ సమాచార సేకరణ . ప్రాథమిక సమాచార సేకరణలో భాగంగా 10 రోజుల ఈనాడు సాక్షి తెలంగాణ ముద్రిత దినపత్రికలను సేకరించితిమి. ఆ తర్వాత రెండవ సమాచార సేకరణలో భాగంగా అంతర్జాలం నుంచి కొంత సమాచారాన్ని సేకరించడం జరిగింది .

**పరిశోధన ఆవశ్యకత:**

మా పరిశోధన అంశానికి ఒక ప్రత్యేకత ఉంది . పది రోజుల ఈనాడు సాక్షి తెలంగాణ ముద్రిత దినపత్రికల్లోని సంపాదకీయ పేజీ లోని సాహిత్య వ్యాసాలను అధ్యయనం చేయడం వలన విద్యార్థులలో విషయ అవగాహన పెరిగి వారు కూడా సృజనాత్మకతతో కూడిన రచనలు వ్యాసాలను రాసే సామర్థ్యం అలవాటవుతుంది. భాషా మరియు అభివృద్ధి నైపుణ్యం పెంపొందించుకోవచ్చు . సాహిత్య వ్యాసాలు చదవడం ద్వారా విలువలను పెంపొందించుకోవచ్చు . ప్రముఖులు రాసే వ్యాసాలు కాబట్టి విద్యార్థులు చదవడం ద్వారా విషయ విశ్లేషణ సామర్థ్యం పెరుగుతుంది. ప్రాంతీయ మాండలిక పదాలకు ప్రామాణిక భాషా పదాలకు మధ్య వైవిధ్యం పెరుగుతుంది. విద్యార్థులు ఆధాన ప్రధానాలను గుర్తించగలుగుతారు. వయాకరణులు వ్యాసాలు చదవడం ద్వారా వ్యాకరణ పరమైన దోషాలను గుర్తించే సామర్థ్యాన్ని పెంపొందించుకుంటారు.

మాధ్యమాల మీద రాసే వ్యాసాలలో ప్రస్తుత కాలంలో మాధ్యమాల తీరుతెన్నులు విద్యార్థులు అవగాహన చేసుకుంటారు.

**విషయ విశ్లేషణ:**

డిసెంబ.1. 2022 గురువారం తెలంగాణ ఈనాడు దినపత్రిక సంపాదకీయ పేజీలోని వివిఎస్ రాజమౌళి రాసిన అర్థశాచమే ఆనందం 'అనే అంతర్యామి సంపాదకీయ వ్యాసాన్ని అధ్యయనం చేసి పరిశీలన చేసినట్లయితే ఈ వ్యాసానికి రచయిత చక్కని ప్రారంభాన్ని ఇచ్చాడని అతని వ్యాస ప్రారంభ వాక్యాల ద్వారా తెలుస్తుంది. పురుషార్థాల్లో అర్థం రెండవది కాబట్టి అందరూ అర్థాన్ని ఆక్షేపిస్తారని చెప్పాడు. డబ్బు సంపాదన సక్రమ మార్గంలో ఉండాలని హితబోధ చేస్తూ , వ్యాసం నేపథ్యాన్ని రచయిత చక్కగా వివరించాడు . అర్థశాచం అంటే ఏమిటి? శాచమంటే ఏమిటి ?ఈ సంవత్సరం ఎన్ని రకాలుగా ఉంటుంది వీటిలో నియమాలు ఏమిటో ఈ వ్యాసంలో రచయిత చక్కగా విశ్లేషించాడు.

**రచయితచెప్పినా ప్రధాన విషయాలు:**

- పురుషార్థాల్లో అర్థం రెండవది ప్రతి కార్యం అర్థం చేతనే సిద్ధిస్తుంది.
- శుచిా ఉండడాన్ని శాచమంటారు. వాక్ శుద్ధి , మనః శుద్ధి, శరీర శుద్ధి, క్రియాశుద్ధి వీటన్నింటినీ బాహ్యంతర శౌచం అంటారు.
- సంపాదనలో శుద్ధత ఉండాలంటే న్యాయమార్గంలో సంపాదించినదై ఉండాలి. దీనినే అర్థశాచ మన్నాడు రచయిత.

ఈ వ్యాసంలో రచయిత ప్రతి ఒక్కరూ అర్థసంతో జీవించాలన్నాడు అర్థశౌచం జీవించే వ్యక్తులకు ఎటువంటి ఆటంకాలు సమస్యలు కష్టాలు రాకుండా ఆనందంగా జీవిస్తారని చెప్పాడు. ఈ వ్యాసానికి అద్భుతమైన

ముగింపు రచయిత పలికాడు. ఈ వ్యాసంలో భాషాపరమైన దోషాలు గాని వాక్య నిర్మాణపరమైన దోషాలు గాని లేవు భాషా సరళంగా తేలికగా ఉంటుంది.

డిసెంబర్ 2 . 2022 శుక్రవారం తెలంగాణ ఈనాడు దినపత్రిక సంపాదకీయ పేజీలోని అప్పారుసు రమాకాంతరావు రాసిన 'నవనీత కృష్ణ నారాయణ తీర్థం' అనే అంతర్యామి వ్యాసాన్ని అధ్యయనం చేసి పరికించినట్లయితే వ్యాస ప్రారంభంలో రచయిత శ్రీకృష్ణుని యొక్క లీలలను వేణు గానాన్ని నారాయణ తీర్థ ఆకలింపు చేసుకొని అనేక రచనలు చేశాడని చెబుతారు. శ్రీకృష్ణ జన్మ గురించి ప్రారంభమై పన్నెండవ తరగతి రంగంలో రుక్మిణి కళ్యాణ మహోత్సవం అనేకమైనటువంటి రచనలను ఈ వ్యాసంలో చక్కగారచయిత విశ్లేషించారు. వ్యాస ముగింపు వాక్యాలను చూసినట్లయితే నారాయణ తీర్థ శ్రీకృష్ణ భక్తి రసంలో తెలియాలి తన రచనలతో భక్తులకు భవజల నిధిని దాటించగల సాహిత్యాన్ని అందించారనిరచయిత చెప్పారు.

**వ్యాస ప్రధాన వాక్యాలు:**

- ఈ వాగ్గేయకారుడి తరంగాలు గానం చేయడానికి నాట్యా భినయానికి తగినవిగా ఉన్నాయి.
- వ్యాసంలో ఎటువంటి భాషా దోషాలు లేవు భాష సరళంగా తేలికగా అన్ని వర్గాల పాఠకులను చదివే విధంగా ఉన్నది.

డిసెంబర్ 3 2022 శనివారం తెలంగాణ ఈనాడు దినపత్రిక సంపాదకీయ పేజీలోని ఎం వెంకటేశ్వరరావు రాసిన ఆలోచనలే ఆయుధాలు అనే అంతర్యామి వ్యాసాన్ని అధ్యయనం చేసినట్లయితే మనిషిలో ఎన్నో తెలియని అనంతశక్తులు ఆలోచనలు మనసులో దాగి ఉన్నాయని శిఖరాలకు ఎదగాలంటే లోపల ఉన్న ఈ రెండింటిని సరియైన సమయంలో కార్యాచరణలో పెట్టాలి అనే చక్కటి వాక్యాలతో వ్యాసాన్నిరచయిత ప్రారంభించాడు.

మన ఊహకు అందని పకృతిని మనలో నిద్రిస్తున్న శక్తులతో ఆలోచనలతో అనుసంధానం చేయాలి అప్పుడే అద్భుతాలు గోచరమవుతుంటాయి విద్యార్థులకు ప్రేరణ కలిగించే విషయాలను చక్కగా ఈ వ్యాసంలోరచయిత విశ్లేషించాడు . రచయిత చెప్పిన ప్రధాన విషయాలు :నిరంతర కఠోర శ్రమ తమలో నిద్రిస్తున్న శక్తి సామర్థ్యాలను మేల్కొల్పి అసాధ్యాలను చేస్తాయన్నాడు . కావాలంటే చెట్టు ఎక్కాల్సింది విజయం కావాలంటే యుద్ధం చేయాల్సిందే.ఆలోచన వజ్రాన్ని ఎంత సాన పెడితే ఫలితం అంత ప్రకాశవంతంగా ఉంటుంది. తెలిసిన వారికే ఆలోచన పడి లేచే తరంగంలో పనిచేస్తుంది. ఈ వ్యాసానికి చక్కని ముగింపుని ఇచ్చాడు రచయిత ఒక అడుగు ముందుకేసి చూడు గెలుపు అయితే ముందుకు నడిపిస్తుంది . ఓటమైతే ఆ తర్వాత ఏం చేయాలో ఆలోచనను ప్రేరేపిస్తుంది అంటాడు . ఈ వ్యాసాన్ని చక్కని వాక్యాలలోరచయిత ముగించాడు . ఈ వ్యాసంలో ఎటువంటి భాషాపరమైన వాక్యపరమైన దోషాలు కనిపించడం లేదు . భాష సరళంగా అందరికీ అర్థమయ్యే రీతిలోరచయిత ఈ వ్యాసాన్ని రాశాడు .

డిసెంబర్. 4 .2022 ఆదివారం ఈనాడు పత్రిక సంపాదకుడు రాసిన వ్యాసం ఈనాటి యువకులకు చాలా ఉపయోగకరంగా ఉందని చెప్పవచ్చు. ' రాతను మార్చే గీత 'ఈ శీర్షికతో సంపాదకుడు రాసిన ఈ వ్యాసం అన్ని వర్గాల వారిని ఆకట్టుకుంటుంది. రవీంద్రుడి గీతాంజలి తెలుగులోనికి అనువదిస్తూ చిత్తమెచ్చట బయశూన్యమో , శీర్షమెచ్చట ఉత్తుంగమో, జ్ఞాన మెచ్చట ఉన్ముక్తమో ఆ స్వేచ్ఛ స్వర్గములోనికి నా దేశాన్ని నడిపించమని దేవుని అభ్యర్థించాడు . రజినీకాంత్ రావు ఉక్కునరాలు ఇనుప కండరాలు, జపం జీవం

ఆత్మస్థైర్యం నా జాతి జనులకు ప్రసాదించమని ప్రార్థించాడు. వివేకానందుడు ఆ సముదాత సంకల్పాలు సంపన్న ఆశయాలు నెరవేరాలంటే ఈ జాతి సంప్రదించవలసింది ఆశ్రయించవలసింది భగవద్గీతని అని అన్నారు .

' రాతను మార్చే గీత' వ్యాసం నేటితర యువకులకు చాలా స్ఫూర్తి నింపుతుంది . ఈ వ్యాసంలో రచయిత చెప్పిన భగవద్గీతలోని కొటేషన్స్ యువతరాన్ని ఆకట్టుకునేలా ఉన్నాయి. వ్యాసం చివరలో రచయిత గీతా మకరందానికి తుమ్మెదల మాదిరిగా ఓడుపుగా గ్రహించడమే తక్షణ కర్తవ్యం. అది ఈ యుగావసరమని రచయిత నొక్కి చెప్పాడు . ఈ వ్యాసం ప్రారంభం నుంచి చివరి దాకా పాఠకులను ఆసక్తిగా చదివేలాగా ప్రేరేపిస్తుంది. ఈ వ్యాసంలో భాషాంశాలను పరిశీలించినట్లయితే రచయిత సరళమైన ప్రామాణిక భాషను ఉపయోగించాడు . కామాలు ,పులిస్టాపులు, కోలాన్, సెమికోలాన్ ,ఆశ్చర్యార్థకాలు, ఇన్వెంటెడ్, ఎక్కడ ఉండాలో అక్కడ ఉంచి సందర్భానుసారంగా ఉపమానాలను జాతీయాలను సూక్తులను వాడాడు. ఈ వ్యాసం చాలా అద్భుతంగా ఉన్నదని చెప్పవచ్చు.

డిసెంబర్ .5. 2022 సోమవారం ఈనాడు తెలంగాణ దినపత్రిక సంపాదకీయ పేజీలోని డాక్టర్ అయాచితం నటేశ్వరశర్మ రాసిన' ధార్మిక వీర మూర్తి 'అనే అంతర్యామి వ్యాసాన్ని పరిశీలించినట్లయితే ఈ వ్యాసానికిరచయిత మంచి ప్రారంభం ఇచ్చాడు . కానీ నడిపేది ధర్మం ధర్మాన్ని రక్షించడం కోసమే అవతార పురుషులు ఉద్భవిస్తారు అని చెప్పాడు. చిరంజీవి అయినా హనుమంతుని ధార్మిక వీర మూర్తిగా చిత్రిస్తూ

వ్యాస నేపథ్యాన్ని చక్కగా వివరించాడు. దేవతలు సత్వగుణ సంపన్నులు మానవులు రజోగుణ సమన్వితులు రాక్షసులు తమోగుణ సంపన్నులు సత్వగుణం లోకక్షేమ కారకమని చెప్పాడు. ఈ వ్యాసంలో రచయిత విష్ణుమూర్తి అవతారాలను చక్కగా విశ్లేషించాడు . హనుమంతునికి సంబంధించిన అనేక విషయాలనురచయిత చక్కగా విశ్లేషించాడు . విద్యార్థిని విద్యార్థులకు స్ఫూర్తిదాయకుడు హనుమంతుడు ఆంజనేయ స్మరణ వేయినుగుల బలమిస్తుందని చెప్పాడు రాముని మాటల్లో కానీ హనుమంతుని మాటల్లో కానీ ఎక్కడా కూడా నొల్లు వినిపించదని రచయిత చెప్పాడు .

సుందరకాండలో సర్వం సుందరమే అనే ప్రశస్తి లోకమంతా వ్యాపించింది. సుందరుడు అంటే హనుమంతుడే అని కీర్తించిందని రచయిత అద్భుతమైన ముగింపునిచ్చాడు. ఈ వ్యాసంలో భాషా దోషాలు లేకుండా సరళమైన భాషలో రాశాడు.

డిసెంబర్. 6 .2022 మంగళవారం తెలంగాణ ఈనాడు దినపత్రిక సంపాదకీయ పేజీలోని ఎర్ర ప్రగడ రామకృష్ణ రాసిన 'ధర్మపదమనే' అంతర్యామి వ్యాసాన్ని పరిశీలించినట్లయితే ధార్మిక పదమే భారతీయుల అసలు సిసలు జీవన విధానం అంటూ మంచి ప్రారంభం రచయిత ఇచ్చాడు . చెట్టు చాటు నుంచి నన్ను సంహరించావు అధర్మానికి పాల్పడ్డావు రేపు సజ్జన సమాజం నిన్ను నిలదీస్తే ఏమి ?సమాధానం చెబుతావంటూ ఒక వానరవీరుడు ప్రశ్నించిన ధర్మ విషయాన్ని చెప్పాడు. వ్యాస నేపథ్యాన్ని రచయిత చక్కగా రాశాడు . ధర్మమంటే ఏమిటి? ధర్మమనే పదానికి అర్థం ఏమిటి? అంటూ ధర్మానికి సంబంధించిన అనేక

విషయాలనురచయిత విశ్లేషణ చేశాడు . భాషా దోషాలు లేకుండా విషయం స్పష్టంగా అర్థమయ్యే సరళ భాషలో రాశాడు. విద్యార్థులు ధర్మాధర్మ విషయపరిజ్ఞానాన్ని తెలుసుకొని ఆచరించాల్సిన అవశ్యకతను వివరించారు.

డిసెంబర్ 7 2022 బుధవారం తెలంగాణ ఈనాడు దినపత్రిక సంపాదకీయ పేజీలోని మాడుగుల రామకృష్ణ రాసిన 'యోగిరాజ వల్లభ దత్తుడు' అనే అంతర్యామి వ్యాసాన్ని పరిశీలించినట్లయితే ఈ వ్యాసానికిరచయిత చక్కని ప్రారంభం ఇచ్చాడు . ఈ వ్యాసంలో దత్తమహాశయుని విశిష్టతను ఆత్మజ్ఞాన బోధను అనేక విషయాలనురచయిత చక్కగా విశ్లేషణ చేస్తూ వ్యాసాన్ని రాశాడు.ఈ వ్యాసంలో అనేక శాస్త్ర సంబంధ విషయాలతో పాటు కార్మిక విషయాలని కూడా రచయిత వివరించాడు. తలచినంతనే కరుణించి భక్తి జ్ఞాన వైరాగ్య ముక్తులను అనుగ్రహించే దత్త స్వామి సదా వందనీయుడంటూ రచయిత మంచి ముగింపునిచ్చాడు .

ఈ వ్యాసంలో రచయిత సరళమైన ప్రామాణిక భాషను ఉపయోగించాడు. భాషా దోషాలు లేవు సందర్భానుసారంగా జాతీయాలను, సూక్తులను, వాడాడు.

డిసెంబర్ 8 2022 గురువారం తెలంగాణ ఈనాడు దినపత్రిక సంపాదకీయ పేజీలోని పిల్లలమర్రి చిన్న వెంకట సత్యనారాయణ రాసిన 'క్షీరసాగర మధనం ' అనే వ్యాసాన్ని పరిశీలించినట్లయితే పకృతిలో ఏ వస్తువు గాని, ఏ ప్రాణి గాని , దాని సహజ గుణాన్ని విడిచిపెట్టదు. మట్టి బంగారం కాలేదు పులి సాధు జంతువు కాలేదు అంటూ అద్భుతమైన ఉపమానాలతో ఉక్తులతో వ్యాసానికి రచయిత చక్కటి ప్రారంభం ఇచ్చాడు . వస్తు విలువ

విషయాలనురచయిత విశ్లేషణ చేశాడు . భాషా దోషాలు లేకుండా విషయం స్పష్టంగా అర్థమయ్యే సరళ భాషలో రాశాడు. విద్యార్థులు ధర్మాధర్మ విషయపరిజ్ఞానాన్ని తెలుసుకొని ఆచరించాల్సిన అవశ్యకతను వివరించారు.

డిసెంబర 7 2022 బుధవారం తెలంగాణ ఈనాడు దినపత్రిక సంపాదకీయ పేజీలోని మాడుగుల రామకృష్ణ రాసిన 'యోగిరాజ వల్లభ దత్తుడు' అనే అంతర్యామి వ్యాసాన్ని పరిశీలించినట్లయితే ఈ వ్యాసానికిరచయిత చక్కని ప్రారంభం ఇచ్చాడు . ఈ వ్యాసంలో దత్తమహాశయుని విశిష్టతను ఆత్మజ్ఞాన బోధను అనేక విషయాలనురచయిత చక్కగా విశ్లేషణ చేస్తూ వ్యాసాన్ని రాశాడు.ఈ వ్యాసంలో అనేక శాస్త్ర సంబంధ విషయాలతో పాటు కార్మిక విషయాలని కూడా రచయిత వివరించాడు. తలచినంతనే కరుణించి భక్తి జ్ఞాన వైరాగ్య ముక్తులను అనుగ్రహించే దత్త స్వామి సదా వందనీయుడంటూ రచయిత మంచి ముగింపునిచ్చాడు .

ఈ వ్యాసంలో రచయిత సరళమైన ప్రామాణిక భాషను ఉపయోగించాడు. భాషా దోషాలు లేవు సందర్భానుసారంగా జాతీయాలను, సూక్తులను, వాడాడు.

డిసెంబర్ 8 2022 గురువారం తెలంగాణ ఈనాడు దినపత్రిక సంపాదకీయ పేజీలోని పిల్లలమర్రి చిన్న వెంకట సత్యనారాయణ రాసిన 'క్షీరసాగర మధనం ' అనే వ్యాసాన్ని పరిశీలించినట్లయితే పకృతిలో ఏ వస్తువు గాని, ఏ ప్రాణి గాని , దాని సహజ గుణాన్ని విడిచిపెట్టదు. మట్టి బంగారం కాలేదు పులి సాధు జంతువు కాలేదు అంటూ అద్భుతమైన ఉపమానాలతో ఉక్తులతో వ్యాసానికి రచయిత చక్కటి ప్రారంభం ఇచ్చాడు . వస్తు విలువ

మనిషి విలువ వ్యక్తిత్వం గురించి చక్కని నేపథ్యం తో  వ్యాసరచన చేశాడు రచయిత. క్షీర సాగర మథనాన్ని మంచి చెడులకు అన్వయిస్తూరచయిత  చక్కటి విశ్లేషణ చేశాడు .  ఐశ్వర్యాలతో చిహ్నామైన కామధేనువు ,కల్పతరువు, పారిజాతము ,అప్సరసలు , ఐరావతము, కౌస్తుభము, లక్ష్మీదేవి సద్గుణ సంపన్నుడి వద్దకే చేరుతాయి.  చివరికి అమరత్వాన్నిచ్చే ఆత్మామృతాన్ని మనసును మధించి సాధించవచ్చని వ్యాస రచయిత అద్భుత ముగింపునిచ్చాడు . భాషాంశాలలో ఎటువంటి లోపాలు లేవు రచయిత భాషాపటిమా అత్యద్భుతమని చెప్పవచ్చు.

డిసెంబర్ 9 2022 శుక్రవారం తెలంగాణ ఈనాడు దినపత్రిక సంపాదకీయ పేజీలోని రావులపాటి వెంకట రామారావు రాసిన' నీలోనే ఉన్న నువ్వు' అనే అంతర్యామి వ్యాసాన్ని పరిశీలించినట్లయితే ప్రతి మనిషి నేను ఎవరు? అని ప్రశ్నించుకోవాలి.  తనలోకి తాను చూడగలగాలి . అంతర్మథనం  సాగాలి .  అదే నిజమైన సత్యాన్వేషణ అంటూ రచయిత  చక్కగా వ్యాసాన్ని ప్రారంభించారు.  ఆత్మ  పరమాత్మ ఆధ్యాత్మిక జ్ఞానానికి సంబంధించిన విషయాలను వ్యాసంలోరచయిత  చక్కగా విశ్లేషించారు .  వ్యాసం చివరలో రచయిత హృదయాన్ని వీణ గా భావించి ,కరుణ ,విషాదము, ఆనందము ,దుఃఖము, అవమానము ,సత్కారము తీగలుగా రాగాలుగా పలికిస్తే అదే ఆనందమయ జీవితానికి ఆధ్యాత్మిక ప్రయాణం అనిరచయిత  చక్కని

ముగింపు పలికాడు . భాషా దోషాలు లేకుండా వ్యాసం అత్యంతం సరళంగా సులభంగా పడితే ఆకట్టుకునేలాగా సాగింది .

డిసెంబర్ 10 2022 శనివారం ఈనాడు దినపత్రిక తెలంగాణ సంపాదకీయ పేజీలోని చిమ్మపూడి శ్రీ రామ మూర్తి రాసిన 'అతి ప్రగతికి అవరోధం' అనే అంతర్యామి వ్యాసాన్ని పరిశీలించినట్లయితే రచయిత ఈ వ్యాసానికి మంచి ప్రారంభమిచ్చాడు. ఈ వ్యాసం పాఠక లోకాన్ని ఆలోచింపచేస్తుంది. అతి చేయడం అతిగా మాట్లాడడం వల్ల రావణుడు, శకుని, దృతరాష్ట్రుడు, ఉత్తరుని వంటి వారు ఏ విధంగా? నశించారో ఇలా అనేక విషయాలను ఈ వ్యాసంలో రచయిత చక్కగా విశ్లేషించాడు . వ్యాసం చివరి పేరాలో తల్లిదండ్రులు తమ పిల్లల పట్ల ఎట్లా? ప్రవర్తించాలో ఎలా? ప్రవర్తించకూడదో చక్కగా చెప్పాడు . వ్యాసరచయిత ముగింపులో అతినిద్ర లోలుడు సోమరితనానికి మిత్రుడని ,విశ్రాంతి లేని శ్రమ అనారోగ్యకారమని, అతి వేగవంతమైన ప్రయాణం ప్రాణాంతకమని దానం కార్య వైఫల్యానికి హేతువు అన్నాడు. ఇలా అనేక విషయాలను రచయిత ప్రస్తుతించాడు

ఈ వ్యాసంలో భాషాపరమైన దోషాలేవీ లేవు. సరళమైన భాషను రచయిత ఉపయోగించాడు.

డిసెంబర్ 4 2022 ఆదివారం తెలంగాణ సాక్షి దినపత్రిక సంపాదకీయ పేజీలోని డాక్టర్ సి ఎస్ గోపాలకృష్ణ 'మరిచిపోలేని మహనీయుడు ' పేరుతో ఘంటసాలను గుర్తు చేసుకుంటూ సంపాదకీయ వ్యాసాన్ని రాశారు. ఈ వ్యాసంలో ఘంటసాల తో తన అనుబంధాన్ని డాక్టర్ సి ఎస్ గోపాలకృష్ణ చక్కగా విశ్లేషించారు. ఈ వ్యాసం ఆద్యంతం ఆసక్తికరమైన ముచ్చట గొలిపే విషయాల ఎన్నింటినో ?రచయిత చెప్పారు . ఈ వ్యాసం ప్రారంభం ముగింపు చక్కగా చేశారు. భాషాపరమైన దోషాలు లేకుండా సులభమైన భాషలో అన్ని వర్గాల పాఠకుల్ని ఆకట్టుకునే విధంగా రాశారు.

డిసెంబర్ 10 2022 సోమవారం తెలంగాణ సాక్షి దినపత్రిక సంపాదకీయ పేజీలోని నందిరాజు రాధాకృష్ణ రాసిన' కలం భాస్వరం కొత్త పుస్తకం ' అనే పేరుతో భాస్కరుని మీద వ్యాసాన్ని రచించడం జరిగింది . ఈ వ్యాసం కలం భాస్కరం కొత్త పుస్తకం గాంధీత్వం నుంచి హిందుత్వం దాకా అనే పుస్తకావిష్కరణ సందర్భంగా రాసిన వ్యాసం .

ఈ వ్యాసంలో రచయిత కలం భాస్కరం కొత్త రచనలు వారు రాసిన ధారావాహిక వ్యాసాలు ప్రముఖ కవుల రచనలను ఈ వ్యాసంలో రచయిత చక్కగా విశ్లేషించారు. ఈ వ్యాసంలో పుస్తకాల గొప్పతనాన్ని ఆవశ్యకతను చక్కగారచయిత  వివరించారు. మనం బాల్య ,యవ్వనాల్లో ఏ పుస్తకాలను పక్కన పెట్టేసాము అవే పుస్తకాలు టేబుల్ మీదకు వస్తాయని పేజీలు తెరవకుండానే పుస్తకం మన జీవిత దశల గురించి పాఠాలు చెబుతుందంటారు రచయిత.  ఈ వ్యాసంలో ఎటువంటి భాషాపరమైన దోషాలు లేవు.  చక్కని సరళ భాషలో అందరూ చదివే విధంగా రచయిత వ్యాసాన్ని రాశారు.

డిసెంబర్ 15 2022 గురువారం తెలంగాణ సాక్షి దినపత్రిక సంపాదకీయ పేజీలోని 'బాపూ జయంతి ' సందర్భంగా అన్వర్ రాసిన బాపు యగుట దుష్కరమ్మ సుమ్ము అనే వ్యాసాన్ని పరిశీలించినట్లయితే , బాపు యొక్క గొప్పతనాన్ని ఈ వ్యాసంలో లిఖించాడు వ్యాస రచయిత . ఈ వ్యాస ప్రారంభమే అద్భుతం.  ఈ ప్రారంభవాక్యాలు నేనైతే కింద సంతకం లేకపోయినా సరే బాపు బొమ్మను గుర్తుపడతాను అని కొంతమంది అమాయకంగా అమాయకమైపోతుంటారు .  అలా అవసరం లేదు రేఖ పండిన చిత్రకారులకి సంతకం అవసరం లేదు.  వారి బొమ్మే సంతకం అంటారు రచయిత.  వ్యాస ప్రారంభం ఎంత చక్కగా చిత్రించారో మనం గమనించవచ్చు. సృజనాత్మకత ఆవశ్యకతను చెబుతూనే రచయిత బాపు  యొక్క బహుముఖ ప్రజ్ఞా పాటవాల్ని వ్యాసంలో చక్కగా రచయిత విశ్లేషించారు . రచయిత ఈ వ్యాసానికి అద్భుతమైన పదాలతో ముగింపు పలికాడు.  అందరూ చెప్పదలుచుకున్నదేమిటంటే ప్రతిభ సులభంగా సాధ్యపడదు.  లెమ్ము మరియొకడు బాబు యగుట ఎంతో దుష్కారము సుమ్ము అంటూ చెప్పాడు రచయిత. ఈ వ్యాసంలో

భాషాపరమైన దోషాలు గాని వాక్యపరమైన దోషాలు గాని లేవు ఈ వ్యాసంలో రచయిత సందర్భానుసారంగా ఉపమానాలను చలోక్తులను, జాతీయాలను ఉపయోగించి సరళమైన భాషలో చక్కగా వ్యాసాన్ని రచయిత తీర్చిదిద్దారు .

**ముగింపు:**

తెలుగు దినపత్రికల్లోని సంపాదకీయ పేజీ సాహిత్య వ్యాసాలకు ప్రత్యేక స్థానమున్నది. జీవితాన్ని జీవన విధానాన్ని ప్రభావితం చేసే శక్తి దినపత్రికలకున్నది. తెలుగు సంపాదకీయ పేజీ వ్యాసాలను అధ్యయనం చేయడం వల్ల ఎంతో పరిజ్ఞానం లభిస్తుంది. అనేక విషయాల మీద అవగాహన కలుగుతుంది. ఉన్నతమైన విలువలు మరియు ఉన్నతమైన ఆలోచన పెంపొందించుకునే ఆస్కారముంటుంది . సృజనాత్మకమైన వ్యాసాలను రాసే సామర్థ్యాన్ని ఈ వ్యాసాలు అధ్యయనం చేయడం ద్వారా పెంచుకోవచ్చు. విశ్లేషణ సామర్థ్యం భాష సామర్థ్యం పెరుగుతుంది . మంచి విలువలతో నైతిక బాధ్యతతో కూడిన వ్యక్తిత్వం అలవాటుతుంది. కాబట్టి ఈ పరిశోధనా అంశం మీద ప్రత్యేక అధ్యయనం చేసి విలువైన సమాచారాన్ని సాహితీ లోకానికి అందించాల్సిన అవసరం ఎంతైనా ఉందని చెప్పవచ్చు.

ChRamaRaj
Principal,
MKR Govt. Degree College,
DEVARAKONDA-508248.

# ధన్యవాదాలు

# MKR GOVT. DEGREE COLLEGE

*(Accredited with B++ Grade by NAAC, ISO 9001-2015)*

**Affiliated to Mahatma Gandhi University**

**DEVARAKONDA, NALGONDA, TELANGANA**

# *A REPORT*

## *ON*

**STUDENT STUDY PROJECT ON DEVARAKONDA DEVALAYALU SAMSRUTHI SAMPRADAYALU PRATYEKKA ADYAYANAM**

**Academic Year 2021-22**

***ORGANIZED***

***BY***

## DEPARTMENT OF TELUGU

## MKR GOVERNMENT DEGREE COLLEGE DEVARAKONDA-508248

(Accredited with 'B++' Grade by NAAC)

# Department Of Telugu

**2021-2022**

జిజ్ఞాస స్టడీ ప్రాజెక్టు

**NAME OF THE SUPERVISOR**

**G.Kotaiah, Lecturer in Telugu**

# జిజ్ఞాస పరిశోధక విద్యార్థుల నివేదిక పత్రం

## మునగాల కొండల్ రావు ప్రభుత్వడిగ్రీకళాశాల దేవరకొండ, నల్లగొండ

దేవరకొండ దేవాలయాలు – సంస్కృతి సాంప్రదాయాలు ప్రత్యేక అధ్యయనం

పరిశోధక వ్యాస సమర్పకులు


1) కె .శివలాల్ ( బి .ఏ ప్రథమ సంవత్సరం)

2) పి .శివ (బి.ఏ తృతీయ సంవత్సరం )

3) ఇ .శ్రీమంతు ( బి.ఏ తృతీయ సంవత్సరం)

4) కె .అనిల్ (బి.ఏ తృతీయ సంవత్సరం)

5) శ్రీకాంత్ ( బి.ఏ తృతీయ సంవత్సరం)

DEPARTMENT OF TELUGU

MKR GOVERNMENT DEGREE COLLEGE

(Accredited with 'B++' Grade by NAAC)

DEVARAKONDA


2021

# CERTIFICATE

Certified that this is an original project Telugu under taken by the students detailed below under my supervision.

TOPIC: దేవరకొండ దేవాలయాలు – సంస్కృతి సాంప్రధాయాలు ప్రత్యేక అద్యయనం

| SI.NO | Name of the Investigator | Course/Class |
|---|---|---|
| 1 | కె .శివలాల్ | B.A I Yr |
| 2 | పి .శివ | B.A III Yr |
| 3 | ఇ .శ్రీమంతు | B.A III Yr |
| 4 | కె .అనిల్ | B.A III Yr |
| 5 | యన్ .శ్రీకాంత్ | B.A III Yr |

(G. Kotaiah)
**Signature of the Supervisor**

# INDEX


| S.NO | Topic | Page no |
|---|---|---|
| 1 | Vidyardhula nivedika pathram | 1 |
| 2 | certificate | 2 |
| 3 | Declarastion | 3 |
| 4 | Prichayam | 4 |
| 5 | Parishodana laksham uddeshalu | 5 |
| 6 | Parishodana avashyakatha | 6 |
| 7 | Parishodana paddathi | 7 |
| 8 | Mugimpu | 8 |
| 9 | Parishodana sekarana photo 1 | 9 |
| 10 | Parishodana sekarana photo 2 | 10 |
| 11 | Parishodana sekarana photo 3 | 11 |
| | | |
| | | |

# DECLARATION

This is to declare that the Student Project titled" దేవరకొండ దేవాలయాలు – సంస్కృతి సాంప్రదాయాలు ప్రత్యేక అద్యయనం is an original work carried out by us under the Supervision of Mr.జి కోటయ్య. Lecture in telugu of the college of the college and that the project has not been submitted to University/Organization earlier.

| SI.NO | Name of the Investigator | Hall Ticket No | Course/Class |
|---|---|---|---|
| 1 | కె .శివలాల్ | | B.A I Yr |
| 2 | పి .శివ | | B.A III Yr |
| 3 | ఇ .శ్రీమంతు | | B.A III Yr |
| 4 | కె .అనిల్ | | B.A III Yr |
| 5 | యన్ .శ్రీకాంత్ | | B.A III Yr |

# దేవరకొండ దేవాలయాలు – సంస్కృతి సంప్రదాయాలు ప్రత్యేక అధ్యయనం

## •పరిచయం

- దేవాలయం మత సంబంధమైన ప్రార్థనలవంటి కార్యక్రమాలకు, వినియోగించే కట్టిడం .
- దాదాపు అన్ని మతాలలోనూ ఇవి పవిత్రమైన ప్రదేశాలుగా భావింపబడతాయి.
- దేవుడు లేదా దేవత వుండే ప్రదేశం కనుక దేవాలయం అని పిలవబడుతుంది.
- వివిధ మాతలకు,దేవాలయాలకు చెందిన అనేక సాంప్రదాయాలు,నిర్మాణరీతులు,నిర్వాహణ విధానాలు వున్నాయి .
- చారిత్రకంగా దేవాలయం చాలా ప్రాధాన్యత కలిగివుంది .

## పరిశోధన పత్రలక్ష్యం - ఉద్ద్యేశాలు

- మన సంస్కృతిలో భాగమై వెలసిన దేవాలయాలన్ని ప్రత్యేకమైన చరిత్రను కలిగి విశిష్టత తో ప్రసిద్ధి పొందినటువంటివి .
- దేవాలయాలు సంస్కృతి సాంప్రధా యాల మీద ప్రత్యేక అధ్యయనం చేయాల్సిన అవసరముంది .
- ఈ పరిశోధనాంశం ద్వారా స్థానిక దేవరకొండ పట్టణంలో దేవాలయాలు ఎక్కడనిర్మాణమైనాయి .
- ఏ పరిసర ప్రదేశంలో వున్నాయి ,అక్కడి సంస్కృతి ,సాంప్రధా యాలు,ఆచారవ్యవహారాలు ఏ విధంగా వున్నాయని తెలుసుకోవచ్చు .
- దేవాలయాలకున్న ప్రత్యేకత ,విసిస్టతలేమితో తెలుసుకొని సాహితి లోకానికి అందించటమే ఈ పరిశోధన ముఖ్య ఉద్ద్యేశం.

# పరిశోధన ఆవశ్యకత


- మా పరిశోధనాంశానికి ఒక ప్రత్యేకత వుంది .
- దేవరకొండ పట్టణంలో వెలసినదేవాలయాలు వేటి కవే ప్రత్యేకమైనవి .
- ఆలయాలు నిర్మించటానికి గొప్ప విశిష్టత వున్నది ఆలయప్రాంగణాలకు ,ధ్వజస్తంబ నిర్మాణానికి ప్రత్యేకతలున్నాయి .అధ్యాత్మిక చింతనకు ,అధ్యాత్మిక సాహిత్యానికి దేవాలయాలు ఆలవాలు .
- దేవరకొండ పట్టణ దేవాలయాలెన్ని వాటికున్న ప్రశ స్తి ఏమిటి ?ఏ సందర్భాలలోఆలయాన్ని భక్తులు సందర్శిస్తారు .వారి సంస్కృతి ,సాంప్రదాయాలు ఆచారవ్యవహారాలు ఏవిధంగావుంటాయో తెలుసుకోవచ్చు .
- ఆలయానికి సంబంధించిన అధ్యాత్మిక సాహిత్యం ఏమైనా ఉన్నదా...! మొదలైన అనేక అంశాలను సాహితి లోకానికి అందించడమే మా పరిశోధన ఆవశ్యకత గా భావించవచ్చు.

# పరిశోధన పద్ధతి :


- మేము ఈ పరిశోధనా పత్రాన్ని రెండు పద్ధతులుగా ఎంచుకోవటం జరిగింది .
- మొదటిది ప్రాథమిక సమాచార సేకరణ ,రెండవది సెకండరీ సమాచార సేకరణ .
- ప్రాథమిక సమాచార సేకరణలో భాగంగా కొన్ని ముద్రిత పుస్తకాలను సేకరించే ప్రయత్నం చేశాం ,ఆతేరువాత అంతర్జాలం నుంచి కొంత సమాచారాన్ని సేకరించాం .
- సెంకండరి సమాచార సేకరణలో భాగంగా క్షేత్రపర్యటన చేసి దేవరకొండ పట్టణ దేవాలయాలను సందర్శించాము .
- ఆలయములో విధులు నిర్వర్తించే ఆలయాల సిబ్బంది ద్వారా మేము సమాచారాన్ని సేకరించటం జరిగింది .


# ముగింపు

- దేవరాకొండ పట్టణంలో వెలసిన దేవాలయాలకు ప్రత్యేక స్థానముంది .
- ఇక్కడి ప్రజల సంస్కృతి ,సాంప్రధాయలు ,ఆచారవ్యవహారాలు ప్రత్యేకమని చెప్పవచ్చు .
- కోదండ రామాలయాన్ని తీసుకుంటే దేవరకొండలో ఏ కార్యక్రమం మొదలుపెట్టినా ఆలయదర్శనం చేసుకున్న తరువాతే మొదలుపెడతారు వారివిశ్వాసమలాంటిది.
- ఇక్కడిఆలయాలకు ఎన్నో ప్రత్యేకతలున్నాయి .ఇఈ పరిశోధనాంశం మీద ప్రత్యేక అధ్యయనం చేసి విలువైన సమాచారాన్ని సాహితీలోకానికి అందించాల్సిన అవసరం ఎంతైనా వున్నది .




9:47



9:47



3:56

[redacted]

8 photos • December 30, 2021






Ch Ramn Roy
Principal,
MKR Govt Degree College
DEVARAKONDA-508248.

# MKR GOVT. DEGREE COLLEGE

*(Accredited with B++ Grade by NAAC, ISO 9001-2015)*

**Affiliated to Mahatma Gandhi University**

**DEVARAKONDA, NALGONDA, TELANGANA**

# *A REPORT*

## *ON*

**STUDENT STUDY PROJECT ON MATRUBHASHALO BODHANALU**

**Academic Year 2021-22**

***ORGANIZED***

***BY***

## DEPARTMENT OF TELUGU

యం.కె.ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల

దేవరకొండ

2021 - 22

తెలుగు ప్రాజెక్టు - క్షేత్రపర్యటన

అంశం:- "మాతృభాషలో బోధనలు"

విద్యార్థులు:-

1. A. Ajay Kumar - M.PCS - IV - sem
2. B. Suresh - M.P.CS - IV sem
3. K. Jyothi - B.Z.C - VI - sem
4. M. Kotesh - B.Z.C - VI - sem

## మాతృభాష :⇒

శిశువు తల్లి ఒడిలో పాలు తాగుతూ, తల్లి ముఖం నుంచి నేర్చుకున్న భాషను మాతృభాష అంటారు. అంటే శిశువు మొట్టమొదట నేర్చుకొనే భాష మాతృభాష. శిశువు పుట్టినప్పటి నుంచి ఏ భాషా వాతావరణంలో పెరుగునో ఆ భాష అతనికి సహజంగా అలవడుతుంది. భాష నేర్చుకోవాలనే కోరిక, పట్టుదల, శ్రమ ఏ మాత్రం లేకుండా, తానొక భాష నేర్చుకుంటున్నాను అనే ఆలోచన, తెలియకుండా సహజ రీతిలో నేర్చుకొనే భాష మాతృభాష. ఇతర భాషలు నేర్చుకోవాలంటే ఎంతో శ్రమపడాల్సి ఉంటుంది. అయినప్పటికీ అందులో పట్టు సాధించడం కష్టం. కానీ మాతృభాషను అప్రయత్నంగానే నేర్చుకొంటాను.

## మాతృభాష – నిర్వచనాలు :⇒

* అప్రయత్నంగా అభ్యసించి జీవితాంతం వెన్నంటి ఉండే భాషే "మాతృభాష"
* అమ్మ వలె ఆప్తనీయమైన ఆనందానుభూతిని కలిగించేదే మాతృభాష
* తల్లిపాల వలె సంతుష్టిని, పుష్టిని కలిగించేదే మాతృభాష
* వ్యక్తి శైశవ దశనుంచి తన హావభావాలను - హాస్య, క్రోధానురాగాలను ఏ భాషా ముఖంగా వ్యక్తపరుచునో అదే అతని "మాతృభాష"
* వ్యక్తి ఒక భాషలోని భాషా నుడికారాన్ని సహజంగా అలవరుచుకొని అతడు సంభాషణా సమయంలో దాన్ని సులభంగా ఉపయోగించగలిగినచో అదే అతని "మాతృభాష"

PRINCIPAL
M.K.R. Government Degree College,
Devarakonda, Nalgonda, Dt. 508248

* వ్యక్తి తాను భాష నభ్యసిస్తున్నాడనే స్పృహ లేకుండా అలవరుచుకున్న భాషే "మాతృభాష"

* శిశువు ప్రవర్తనను ఏ భాష తీర్చిదిద్దునో అదే అతని మాతృభాష. మాతృభాష అంటే స్వీయ భాష లేదా సొంత భాష అని కొందరు విద్యావేత్తలు పేర్కొన్నారు.

## మాతృభాష - ప్రయోజనాలు :→

మనో వికాసానికి మాతృభాషను మించిన సాధనం మరొకటి లేదు. సహృదయుడైన ఉపాధ్యాయుడు కళాభిమానాన్ని రేకెత్తించి మాతృభాషపై అభిమానాన్ని కలిగించాలి. మాతృభాష వల్ల కలుగు ప్రయోజనాలను రెండు విధాలుగా విభజించవచ్చు.

అవి : 1) సాంకేతిక ప్రయోజనం
2) ఉద్దీపన ప్రయోజనం

* పరస్పరం సంభాషించుకోవడానికి భాష తోడ్పడుతుంది అనగా భాష వల్ల మానవుడు తన భావాలను ఇతరులకు తెలియజేయవచ్చు, ఇతరుల భావాలను తాను గ్రహించవచ్చు
* మానవుని జీవనోపాధికి భాష తోడ్పడుతుంది
* రాజకీయ, ప్రజాస్వామ్య పరిరక్షణ మొదలైన వ్యవహారాలకు భాష తోడ్పడుతుంది.
* ఆలోచనాశక్తిని పెంచడానికి భాష తోడ్పడుతుంది
* సమాజంలో, వ్యక్తులలో పరస్పర సహకారం, అవగాహన పెంపొందించుకోవడానికి భాష తోడ్పడుతుంది.
* వ్యక్తిత్వాన్ని అభివృద్ధి చేసుకోవడానికి భాష తోడ్పడుతుంది.

* మంచి నడవడిక, ప్రవర్తన, మరియు మంచి శీలాన్ని
సాధించడానికి భాష తోడ్పడుతుంది.

* సృజనాత్మక శక్తులు బహిర్గతం చేయడానికి భాష
తోడ్పడుతుంది.

మాతృభాష బోధనా మాధ్యమంగా విద్యా బోధనా అవసరం:→

* శిశు మనస్తత్వ శాస్త్రజ్ఞులు, విద్యావేత్తలందరు బోధనా
వాహికగా మాతృభాషయే వుండాలని నొక్కి ఒక్కాణించారు.
కారణం ఏ అంశమైనా స్వభాషలో బోధించినప్పుడు రుచించిన
విధంగా అన్య భాషలో బోధించినపుడు అర్థం కాదు.

* విద్యార్థి తన భావాలను మాతృభాషలో వెల్లడించినంత
స్వేచ్ఛగా పరభాషలో వెల్లడించలేడు

* మాతృభాష ద్వారా విద్యా బోధన వలన మాత్రమే దేశ
అభివృద్ధి సాధ్యమని అనేక పాశ్చాత్య దేశాలు రష్యా, జర్మనీ
ఫ్రాన్స్, ఇటలీలు నిరూపించాయి.

* మాతృభాష ద్వారా బోధన అనేది చాలా సులువైనది
మరియు విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి తోడ్పడుతుంది

* మాతృభాష బోధన మాధ్యమంగా వుండుట వలన
విద్యార్థులలో సృజనాత్మకత, సమస్యాపరిష్కార శక్తులు పెంపొంది
-ంచవచ్చు.

* మాతృభాష బోధనా మాధ్యమంగా చదివిన విద్యార్థులు
భాషా సాహిత్యం సంస్కృతి సాంప్రదాయాలు తెల్సుకొని
వాటిని పరిరక్షిస్తారు

* మాతృభాషా మాధ్యమం వలన విద్యార్థులలో భావప్రకటనా
శక్తి పెరుగును.

తెలుగు బోధనా మాధ్యమంగా వినియోగించుటలో సమస్యలు:⇒

* మాతృభాషపై చిన్నచూపు
* ఇంగ్లీషు పాఠశాలల పట్ల మోజు
* ఇంగ్లీషు పాఠశాలల్లో చదువును సామాజిక హోదాకు చిహ్నమని భావించడం
* మాతృభాష కంటే ఇంగ్లీషే తేలికనే కృత్రిమ మనస్తత్వం
* మాతృభాష పనికిరానివని, అభివృద్ధి చెందనివని, శాస్త్రీయ విషయాలు అధ్యయనం చేయు వీలులేనివని అపనమ్మకం.

## మాతృభాషా మాధ్యమం – అమలులో అవరోధాలు:⇒

మాతృభాషామాధ్యమంలో బోధన జరగవలసిన అవసరాన్ని ఎందరో మేధావులు గుర్తించారు. మాతృభాషా-మాధ్యమంలో చదువుకొని మహామహులైన వాళ్ళు ఎందరో ఉన్నారు. వారే మాతృభాష ప్రాధాన్యతను గూర్చి తమ అభిప్రాయాల్ని ఈ విధంగా వెలిబుచ్చారు.

శిశువుకు తల్లిపాలు ఎలాంటివో విద్యార్థికి మాతృభాషలో బోధన అలాంటిది – రవీంద్రనాథ్ ఠాగూర్

విద్యార్థి మాతృభాషలో విద్యనభ్యసించినప్పుడే పరిపూర్ణ వ్యక్తిత్వాన్ని అభివృద్ధి చేసుకొనగలడు – మహాత్మాగాంధీ

మాతృభాషలో బోధనే మంచి విధానం – అరవింద ఘోష్

అన్ని విద్యాదశల్లోనూ మాతృభాష బోధనాభాషగా ఉండాలి – కొఠారి కమీషన్

మాతృభాషామాధ్యమం గూర్చి మేధావులు, సంస్థలు ఎంత గొప్పగా చెబుతున్నప్పటికీ నేటి పాలకుల్లో ఏమాత్రం చిత్తశుద్ధి లేక పోవడం వల్ల ఆంగ్లభాషామాధ్యమం వైపే మొగ్గుచూపుతున్నారు. ప్రైవేట్, ఎయిడెడ్ పాఠశాలల్లోనే కాకుండా ప్రభుత్వ పాఠశాలల్లో సైతం ఆంగ్లభాషామాధ్యమాన్ని ప్రోత్సహిస్తూ విద్యార్థుల్ని అటు తెలుగు నేర్చుకోకుండా, ఇటు ఆంగ్లం నేర్చుకోకుండా "రెంటికీ చెడ్డ రేవడిలా" తయారు చేస్తున్న వైనాన్ని మనం ప్రస్తుతం గమనిస్తున్న విషయం.

వైద్య, సాంకేతిక విద్యలను సైతం రష్యా, చైనా, జర్మనీ లాంటి దేశాలవారు వారి మాతృభాషల్లో మార్చుకొని చదవడం వల్ల తమతమ దేశాలను వదిలి బయటికి వెళ్లడం లేదు. కానీ మన * భారతీయులకు విదేశాలలో స్థిరపడడం గొప్ప అని భావించడం కన్నా వైద్య, సాంకేతిక రంగాలలోని మేధావుల మేధస్సును దేశ శ్రేయస్సుకు వాడుకోవడం తెలియజేయడం సబబుగా ఉంటుంది. సాంకేతిక పదాలను యథాతథంగా వాడుతూ మాతృభాషామాధ్యమంలో చదవడం మంచిది. అలా కాకుండా మాతృభాషలోకి తర్జుమా చేసి ఉపయోగించడం వల్ల ఎలాంటి ప్రయోజనం ఉండదు. పాఠశాలల్లోనూ, విశ్వవిద్యాలయాల్లోనూ మాతృభాషను బోధించే అధ్యాపకులు సైతం మాతృభాషను మాట్లాడం మరచి ఆంగ్లాన్ని వంచుకున్నట్లు కనబడుతుంది. కొందరు మాతృభాష అభివృద్ధికోసం బ్రహ్మాండంగా వేదికలకై ఉపన్యాసించి వారి పిల్లల్ని మాత్రం ఆంగ్లమాధ్యమ పాఠశాలల్లో చదివిస్తున్నారు.

ఒకవైపు మాతృభాషల్ని అభివృద్ధి చేస్తున్నామని అంటూనే మరొకవైపు ఆ మాతృభాషల నడ్డివిరిచే విధానాలను ప్రభుత్వం అనుసరించడం విడ్డూరంగా అనిపిస్తుంది. స్పష్టత లేని ప్రభుత్వ నిర్ణయాలు విద్యార్థులను అయోమయంలో పడేస్తున్నాయి.

# MKR GOVT. DEGREE COLLEGE

*(Accredited with B++ Grade by NAAC, ISO 9001-2015)*

**Affiliated to Mahatma Gandhi University**

**DEVARAKONDA, NALGONDA, TELANGANA**

# *A REPORT*

## *ON*

**STUDENT STUDY PROJECT ON ADHYAYANA SAMAGREE-SANDHI**

**Academic Year 2020-21**

***ORGANIZED***

***BY***

## DEPARTMENT OF TELUGU

## అధ్యయన యోజకులు

పేరు... యన్. నవీన్

విభాగం బి.జెడ్.సి 1st తెలుగు సంవత్సరం 2020-21

## పర్యవేక్షకులు

జె. విశ్వనాథ్ కుమార్, సహాయ ఆచార్యులు మరియు తెలుగు శాఖాధ్యక్షులు

మునగాల కొండల్ రావు ప్రభుత్వ డిగ్రీ కళాశాల,దేవరకొండ.



# మునగాల కొండల్ రావు ప్రభుత్వ డిగ్రీ కళాశాల దేవరకొండ

# తెలుగు ప్రాజెక్టు

## విషయం :-

## అధ్యయన సామగ్రి - సంధి

విద్యార్థి పేరు :- యన్. నవీన్
గ్రూపు :- బి.జడ్.సి E/m I
H.T.NO :- 20044026445022

# 1. సంధులు

సంధి :- పూర్వపర స్వరాలకు పరస్పరం ఏకాదేశమగుటను సంధి అంటారు. ఈ సంధులు 4 విధానాలు వర్ణలోప. వర్ణాగమ. వర్ణాదేశ సంశ్లేషము. ఉదాహరణ ఒకటి వాయుకాబట్టి ఈ సంధి తెలుగు గా వస్తుంది

సంధి జరిగినప్పుడు ఒక వర్ణం లోపిస్తే దానిని వర్ణలోపం అంటారు.

(పొంత + గల్లు అయినప్పుడు త లోపించి పొగు అవుతుంది.

వర్ణం కొత్తగా వచ్చి చేరితే వర్ణాగమము సంధి అంటారు ఒక వర్ణము ఆగమముగా వస్తుంది

రా + ఉప్పు యకారము ఆగమమై.

మా + మా + ఉప్పు యకారము అవుతుంది.

## * సంస్కృత సంధులు *

1. సవర్ణదీర్ఘ సంధి :- అ.ఇ.ఉ. ఋ లకు అవే అచ్చులు పరమైనప్పుడు వాటి దీర్ఘము ఏకాదేశము అగును

సుగుణ + ఆఢ్యః = సుగుణాఢ్యః [అ+ఆ=ఆ]

ముని + ఇంద్రుడు = మునీంద్రుడు [ఇ+ఇ=ఈ]

భాను + ఉదయము = భానూదయము [ఉ+ఉ=ఊ]

పితృ + ఋణము = పితౄణము [ఋ+ఋ=ౠ]

## గుణ సంధి :

సూత్రము : అకారమునకు ఇ.ఉ.ఋ.లు పరమైనప్పుడు వరుసగా ఏ.ఓ.అర్ వర్ణములు ఏకాదేశమగును

సుర + ఇంద్రుడు = సురేంద్రుడు [అ+ఇ=ఏ]

లోక + ఈశుడు = లోకేశుడు [అ+ఈ=ఏ]

రాజ + ఉత్తముడు = రాజోత్తముడు [అ+ఉ=ఓ]

## 3. వృద్ధి సంధి :

సూత్రము : అకారమునకు ఏ.ఐ.లు పరమగునప్పుడు ఐకారము. ఓ.ఔ పరమైనప్పుడు ఔ కారము. ఋ కారము పరమగునప్పుడు ఆర్ ఏకాదేశమగును.

లోక + ఏక = లోకైక [అ+ఏ=ఐ]

అఖండ + ఐశ్వర్యము = అఖండైశ్వర్యము [అ+ఓ=ఔ]

వన + ఓషధము = వనౌషధము [అ+ఓ=ఔ]

దివ్య + ఔషధము = దివ్యౌషధము [అ+ఔ=ఔ]

4. యణాదేశ సంధి :

సూత్రము : ఇ, ఉ, ఋ లకు అసవర్ణములైన అచ్చులు పరమైనప్పుడు వరుసగా య, వ, ర లు ఆదేశమగును.

అతి + అంతము = అత్యంతము [ఇ = య్]

ప్రతి + అక్షము = ప్రత్యక్షం [ఇ = య్]

అను + అయం = అన్వయం [ఉ = వ్]

సు + అస్తి = స్వస్తి [ఉ = వ్]

పితృ + అంశం = పిత్రంశం [ఋ = ర్]

తెలుగు సంధులు.

5. అత్వ సంధి : అకార సంధి.

1 సూత్రము : అత్తునకు సంధి బహుళముగానగు.

[అత్తు + అనగా హ్రస్వ అకారము]

మేన + అత్త = మేనత్త.

2. (స్త్రీవాచక తద్ధర్మ సంబోధన నామములకు సంధి రాదు.

అమ్మ + ఇచ్చెను = అమ్మయిచ్చెను

గ,స,డ,ద,వ,లు ఆదేశ సంధి :

సూత్రము : ప్రథమ మీది పరుషములకు గ,స,డ,ద,వ,లు బహుళముగానగు.

వాడు + కొట్టె = వాడుగొట్టె.

అప్పుడు + చనియె = అప్పుడు సనియె.

నీవు + టక్కరివి = నీవుడక్కరివి నీవుటక్కరివి.

రుగాగమ సంధి : కర్మధారయంబునందు పేదయాదులకు ఆలు శబ్దం

పరమైనప్పుడు రుగాగమం

పేదయాదులు, పేద, బీద, జవ, బాప, మొ॥

పేద + ఆలు = పేద + ర + ఆలు - పేదరాలు.

బీద + ఆలు = బీద + రు = ఆలు = బీదరాలు

బాప + ఆలు = బాప + రు + ఆలు = బాపురాలు.

టుగాగమ సంధి :

సూత్రము : కర్మధారయంబునందు ఉత్వంతమునకు అచ్చు పరంబగునప్పుడు

టుగాగమ సంధి.

కఱకు + అమ్ము = కఱకు + టు + అమ్ము = కఱకుటమ్ము

నిగ్గు + అద్దము = నిగ్గు + టు + అద్దము = నిగ్గుటద్దము.

# MKR GOVT. DEGREE COLLEGE

*(Accredited with B++ Grade by NAAC, ISO 9001-2015)*

**Affiliated to Mahatma Gandhi University**

**DEVARAKONDA, NALGONDA, TELANGANA**


# *A REPORT*

## *ON*

**STUDENT STUDY PROJECT ON DEVARAKONDA PRANTHA-KOLATAM**

**Academic Year 2019-20**

***ORGANIZED***

***BY***

## DEPARTMENT OF TELUGU

అనే అంశం పై అధ్యయన యోజన

అధ్యయన యోజకులు

పేరు... కె. సంతోష్ బి.కామ్. సి.ఎ 2nd


విభాగం తెలుగు సంవత్సరం 2019-20

పర్యవేక్షకులు

జి. కోటయ్య

జె. విశ్వనాథ్ కుమార్, సహాయ ఆచార్యులు మరియు తెలుగు శాఖాధ్యక్షులు

మునగాల కొండల్ రావు ప్రభుత్వ డిగ్రీ కళాశాల,దేవరకొండ.



# మునగాల కొండల్‌రావు ప్రభుత్వ డిగ్రీ
# కళాశాల దేవరకొండ

## తెలుగు ప్రాజెక్టు

## అంశం :- దేవరకొండ ప్రాంత కోలాటం


విద్యార్థి పేరు :- కె. సంతోష్
గ్రూపు :- బి.కామ్. సిఏ
H.T.NO :-

## కోలాటం :-

⇒ కోలాటం ఒక రకమైన సాంప్రదాయక సామూహిక ఆట :

⇒ కోల, ఆట అనే రెండు పదాల కలయిక వల్ల కోలాటం ఏర్ప-డింది,

⇒ కోల అంటే కర్రపుల్ల అని అర్థమని। ఆట అంటే క్రీడ, నాట్యం అనే అర్థాలుండుంటాయి కోలాటం అంటే కర్రతో ఆడే ఆట అనే అర్థంగా భావించవచ్చు.

⇒ ఇందులో ఇద్దరూ లేదా అంతకంటే ఎక్కువ మంది రెండు రెండు చేతులలోనూ కర్రముక్కలు పట్టుకొని పదం పాడుతూ గుండ్రంగా తిరుగుతూ లయాత్మకంగా అడుగులు వేస్తూ ఒకరి చేతికర్ర ముక్కలను వేరొకరి చేతికర్ర ముక్కలను తాటిస్తూ ఆడుతారు.

⇒ సాధారణంగా పల్లె తిరునాళ్ళ, సమయాలలోనూ, ఉత్సవా-లలోనూ పిల్లలు పెద్దల స్త్రీలు ఎక్కువగా ప్రదర్శిస్తుం-టారు

## *: కోలాట నిర్వచనం :-

⇒ కోలాట అనే శబ్దం కోల, ఆట అనే రెండు దేశ్యాల -లోని ఏకపదాల శబ్దాల కలయిన వల్ల ఏర్పడిందని. కోల

అంటే కఱ్ఱ పుల్ల అని అర్థమని కట్టియ । పుడక । కఱ్ఱ । అనేవి పర్యాయ పదాలని ఆట శబ్దానికి తాండవం, నటనం । నృత్యం నాట్యం లాస్యం నర్తనం । నృత్యం క్రీడ విహారం అనేవి పర్యాయ పదాలని . కోలాటం అంటే రెండు చేతులతోనూ కఱ్ఱ ముక్కలు పట్టుకొని పదాలు పాడుతూ గుండంగా తిరుగుతూ లయానుగుణంగా అడుగులు వేస్తూ ఒకరి చేతి కఱ్ఱ ముక్కను వేరొకరి చేతి కఱ్ఱ ముక్కలతో తాకించే ఒక ఆటని నేనావతి. శర్మ గారు వివరించారు.

## ఉద్ది అంటే ఉజ్జి

ఉద్ది అంటే జత సమానులుగా వుండే సముదాయం, జట్టు, సాంగత్యం చెలిమి అనే అర్థాలు, జత, జంట అనేవి రూపాంతరాలు విడిపోని పాటు, సమానము సాటి.... అనే అర్థాలున్నాయి. అంటే ఇద్దరు ఆటగాళ్లను కలిపి ఉద్ది అంటారు. కోలాటంలో ఇలాంటి కొన్ని వుద్దులుంటాయి.

## కొప్పులు

⇒ గణపతి కొప్పు, ప్రతిమనిషి మాలిక, ప్రతిమనిషి కవయ్ అర్థ చక్రం, త్రిశ్శ కొప్పు, జడ కొప్పు, వరకత్తెర మల్లె పందిరి etc.

"ప్రాంతలని బట్టి వివిధ పేర్లు ఉంటాయి."

## ఉసెత్తు కోవడం :-

⇒ కోలాటంలో రెండవ కాలం నుంచి మూడో కాలానికి వెళ్లడానికి ఉసేత్తు కోవడం అంటారు.

⇒ అప్పటివరకు నెమ్మదిగా చిరుతలు కొడుతున్న ఆటగాళ్లు ఒక్క సారిగా హుషారుగా, ఎగురుతూ, పాడుతూ, పాట కనుకూలంగా అడుగులు వేస్తూనే కోలాటం వేయటాన్ని ఉసేత్తు కోవడం అంటారు.

⇒ దీనినే త్వరితం ఉసి - దుముడు అని కూడ అంటారు. ఇలా ఆటలో ఉసేత్తు కోవడం ప్రేక్షకులను ఎంతో ఆనందపరుస్తుంది.

## కోలాటానికి కొన్ని కావాలి

కోలాటా ప్రక్రియకు, జట్టు నాయకుడు, ఆటగాడు, గరిడి, బద్ది; కొప్పు, ఎత్తగడ ఉసెత్తు, ముక్తాయింపు. ఇంతే గాక కోలాటం కర్రలు, గజ్జెలు, అందెలు, కోరడా వాయిద్యాలు, వెలుగు సాధనాలు కోలాటానికి పనికి వచ్చే వస్తువులు కావాలి.

ఆటవిధానం . కోలాటం పట్ల ఆసక్తి ఉన్న కొందరు 25 బృందంగా ఏర్పడి. ఈ నృత్యాన్ని చేస్తారు. కళాకారులందరూ వర్తులాకారంగా నిలబడి ఇష్ట దేవత ప్రార్థన చేసిన అనంతరం ఆట ప్రారంభిస్తారు. కోలాటంలో అనేకమైన గతి భేదాలుంటాయి. వాటిని కోపులు అంటారు. కోపు అంటే నాట్య గతి విభేదం. ప్రాంతాలను బట్టి కోపుల పేర్లు మారుతూ ఉంటాయి. రాత్రిం . పగలు ఈ నృత్యాన్ని ప్రదర్శిస్తుంటారు.

# MKR GOVT. DEGREE COLLEGE

*(Accredited with B++ Grade by NAAC, ISO 9001-2015)*

**Affiliated to Mahatma Gandhi University**

**DEVARAKONDA, NALGONDA, TELANGANA**

# *A REPORT*

## *ON*

## STUDENT STUDY PROJECT ON PLATO-DR.A.P.J. KALAM JEEVITHA CHARITRALU- OKA PARISHILANA

**Academic Year 2018-19**

***ORGANIZED***

***BY***

## DEPARTMENT OF TELUGU

# పరిశోధన అంశం:-

"ప్లేటో, ఎ.పి.జె. అబ్దుల్ కలాం జీవితం – బోధనలు – ఒక పరిశీలన":-

## స్టూడెంట్ స్టడీ ప్రాజెక్ట్:-

పరిశోధన చేసిన విద్యార్థుల పేర్లు:-

1. డి. ప్రియాంక – యం. బి.జెడ్.సి (ద్వితీయ సంవత్సరం).
2. ఎ. నవనీత – యం. పి. సి (తృతీయ సంవత్సరం).
3. ఎ. పర్వతాలు - బి.జెడ్.సి (తృతీయ సంవత్సరం).
4. యం. హరిబాబు - యం. పి. సి (ద్వితీయ సంవత్సరం).
5. యస్. కె. రేష్మ - బి.జెడ్.సి (ద్వితీయ సంవత్సరం).


## డిపార్ట్ మెంట్ ఆఫ్ తెలుగు

యం.కె. ఆర్.ప్రభుత్వ డిగ్రీ కళాశాల, దేవరకొండ,

(Accredited with 'B++' Grade by NAAC)

2018-19

పరిశోధన అంశం:-

"ప్లేటో, ఎ.పి.జె. అబ్దుల్ కలామ్ జీవితం – బోధనలు – ఒక పరిశీలన"

# CERTIFICATE

This is to certify that this is a original study project in Telugu under taken by the student detailed below under my supervision.

**Topic : "Plato, A.P.J. Abdul Kalam jeevitham - bhodhanalu – oka parisheelana".**

| Sl. No. | Name of the Investigator | Course |
|---|---|---|
| 1. | డి. ప్రియాంక – యం. బి.జెడ్.సి | (ద్వితీయ సంవత్సరం). |
| 2. | ఎ. నవనీత – యం. పి. సి | (తృతీయ సంవత్సరం). |
| 3. | ఎ. పర్వతాలు - బి.జెడ్.సి | (తృతీయ సంవత్సరం). |
| 4. | యం. హరిబాబు - యం. పి. సి | (ద్వితీయ సంవత్సరం). |
| 5. | యస్. కె. రేష్మ - బి.జెడ్.సి | (ద్వితీయ సంవత్సరం). |


D FLOOR-15-19
FLOOR-20-25
D FLOOR-26-31
FLOOR-32-37

# DECLARATION

This is to declare that the student study project titled "Plato, A.P.J. Abdul Kalam jeevitham - bhodhanalu – oka parisheelana" is an original work carried out by us under the supervision of G. Kotaiah, Lecturer in Telugu of the College and that the project has not been submitted to any University/ Organization earlier.

| o. | Name of the Investigator | Course | Signature |
|---|---|---|---|
| | డి. ప్రియాంక – యం. బి.జెడ్.సి | (ద్వితీయ సంవత్సరం). | D.Priyanka |
| | ఎ. నవనీత – యం. పి. సి | (తృతీయ సంవత్సరం). | ఎ.నవనీత |
| | ఎ. పర్వతాలు - బి.జెడ్.సి | (తృతీయ సంవత్సరం). | A.parvathalu |
| | యం. హరిబాబు - యం. పి. సి | (ద్వితీయ సంవత్సరం). | M.Haribabu |
| 5. | యస్. కె. రేష్మ - బి.జెడ్.సి | (ద్వితీయ సంవత్సరం). | SK. Reshma |

# INDEX


| | |
|---|---|
| యూనిట్ - I | ఉపోద్ఘాతం (లేదా) పరిచయం |
| యూనిట్ - II | శాస్త్రీయంగా అధ్యయనం చేయాల్సిన పద్ధతుల |
| యూనిట్ - III | పరిశోధన విధానం |
| యూనిట్ - IV | పరిశోధన పరిధి |
| యూనిట్ - V | పరిశోధన ఆవశ్యకత |
| యూనిట్ - VI | పరిశోధన లక్ష్యాలు - ఉద్దేశాలు |
| యూనిట్ - VII | ఊహా ప్రతిపాదన |
| | ముగింపు |
| | ఆకార గ్రంథాలు |

విషయ సూచిక:-పరిచయం.

శాస్త్రీయంగా అధ్యయనం చేయవల్సిన పద్ధతులు.

పరిశోధన విధానం.

పరిశోధన పరిధి.

పరిశోధన ఆవశ్యకత.

పరిశోధన లక్ష్యాలు.

ఊహా ప్రతిపాదన.

ముగింపు.

పరిచయం:- క్రీ.శ 19 వ శతాబ్ది ఉత్తరార్ధంలో ఆంగ్ల సాహిత్యమునుండి తెలుగులోనికి జనించిన వచన కవితాప్రక్రియల్లో "జీవిత చరిత్ర" ఒకటి. జీవిత చరిత్రను ఆంగ్లంలో బయోగ్రఫీ అంటారు. జీవితచరిత్ర పరోక్ష కథనంలో సాగుతుంది. లోకంలో విభిన్న రంగాల్లో విశిష్టసేవ చేసినవారి జీవిత వ్యక్తిత్వాలను తెలుసుకోవలసిన ఆవశ్యకత ఎంతో అవసరం. ప్రముఖులైన వారి

జీవితానుభవాలను అధ్యానం చేయడంద్వారా భావి తరాల విద్యార్ధిని, విద్యార్ధులకు ఎంతో ప్రయోజనం చేకూరుతుంది. వారి జీవిత బోధనలు చదవడం ద్వారా విద్యార్ధుల్లో ఉన్నతమైనటువంటి వ్యక్తిత్వ విలువలు వారిలో వికాసాన్ని మరియు వివేచనా ధోరణిని పెంచి వారి వ్యక్తిగత అభివృద్ధికి, సమాజాభివృద్ధికి దోహదపడతాయనటంలో ఎటువంటి సందేహమేలేదు. ప్లేటో, కలామ్ విషయానికి వస్తే ఇద్దరూ గొప్ప ఆదర్శనీయమైన వ్యక్తిత్వానికి నిదర్శనం. ప్లేటో భవనాశక్తి, పరిశీలనసామర్ధ్యం, నూతన కార్యాచరణ, కొత్త ఆలోచనలు, సామాజిక స్పృహ, సత్యాన్వేషణ, వివేకం కారణంగా గ్రీకు ప్రజలు ఆయనను దైవాంశసంభూతునిగా కొనియాడారు. అటువంటి తాత్విక సిద్ధాంత కర్త జీవిత బోధనలు అధ్యయనం చేయడంద్వారా అనేక విషయాలను తెల్సుకున్నాము. కలాంలోని అంతర్గత భవనాశక్తి, సచ్ఛీలత, అన్వేషణ, వివేకం, కొత్త ఆలోచనలు, సామాజిక స్పృహ, ప్రేరణాశక్తి మొ!!నవి భారతదేశానికి మార్గదర్శకుడిగా కలాంను చెప్పవచ్చు. ఆయన జీవితాన్ని అధ్యయనం చేయడంద్వారా మేము మా కలలను సాకారం చేసుకోగలమనే భావన మాలో కలిగిందనుటలో సందేహమేలేదు.

**శాస్త్రీయంగా అధ్యయనం చేయవల్సిన పద్ధతులు:-**

సామాజిక, సంస్కృతిక, తాత్విక అంశాలు ఉండుట.

సత్యాన్వేషణ కోసం జీవితాన్ని కొనసాగించుట.

చారిత్రక, సామాజిక దృక్కోణం ఉండుట.

ఆత్మగౌరవ మనే భావనను కలిగిఉండుట.

సాంకేతికత తో నూతన ఆలోచనలో, ప్రయోగాలతో, అన్వేషణతో సామాజిక పరిజ్ఞానాన్ని పెంపొందించుట. మనిషిలో ఆత్మకి దైవత్వాన్ని యిచ్చి అందరిలో దివ్యాగ్నిని రగుల్చుట.

**పరిశోధన విధానం:-**

తెలుగులోకి అనువదించిన జీవిత చరిత్రలను పరిశీలించడం, అందుబాటులో ఉన్న ఆధారగ్రంధాలను – అధ్యయనం చేసి, వారు పాటించిన పద్ధతులను పరిశీలించడం.

అందుబాటలో ఉన్నటువంటి కవులు, రచయితలు, అధ్యాపకులు, లెక్చరర్లు, ఉపాధ్యాయులలో ముఖాముఖీ జరిపి సమాచారాన్ని, సేకరించడం.

క్షేత్ర పర్యటన చేసి వీడియో, ఆడియో రూపంలో సమాచారాన్ని అందించడం.

ఆయా రంగాలలో నిష్ణాతులైన వ్యక్తులను కలసి ఇంటర్వ్యూ పద్ధతిలో సమాచారాన్ని సేకరించడం.

వివిధ పరిశోధనా సంస్థలు, విశ్వద్యాలయాలు, కళాశాల గ్రంధాలయులు, ఇంటర్నెట్, వెబ్ సైటు లు, పత్రికల నుండి సమాచారాన్ని సేకరెంచడం.

సమాచారాన్ని విశ్లేషించడం.

**పరిశోధన పరిధి:-** తెలుగు సాహిత్యంలో జీవితచరిత్రలకు, ఆత్మకధలకు ఒక ప్రత్యేక స్థానముంది. మా ఈ పరిశోధనా పరిధి ప్రముఖుల యొక్క జీవిత చరిత్రలు విస్తృతంగా అందుబాటులో ఉన్నా మా పరిశోధనా పరిధి పరిమితమైనది. కాబట్టి అందుబాటులో ఉండి నాణ్యమైనటువంటి గ్రంధాల్ని ఎన్నుకొనటం జరిగింది. ఈ పుస్తకాలు పరిశీలనకు

ఎంచుకోవడం ద్వారా స్వప్రయోజనం కూడా నెరవేరుతుందని భావించాం. మా ఈ పరిశోధన ప్లేటో, కలామ్ – జీవిత బోధనలు" వరకే పరిమితమై కొనసాగింది.

**పరిశోధన అవశ్యకత:**-ప్లేటో జీవితం – బోధనలు:- ప్లేటో గొప్పవ్యక్తి; తాత్విక ఉద్యమానికి మూలపురుషుడు, తను తరచు తనతో, తన పరిసరాలతో, చివరకు తన యుగంలో ఆయన ఘర్షణ పడి ఎదురు దెబ్బలు తినటం ద్వారా ప్లేటో జీవితం విషాదాంతమైంది. ప్లేటో తన జీవితకాలమంతా తన తర్కశక్తి ద్వారానే జనాలను ఒప్పించ ప్రయత్నించాడు. ప్లేటో తనకాలపు సూత్ర బద్ధులైన వ్యక్తులందరికి మాదిరిగానే, తనచుట్టూ, ఉన్న సామాజిక రాజకీయ యిబ్బందుల నుంచి తప్పించుకొనే మార్గంకోసం అన్వేషించాడు. ప్లేటో రాజ్యాన్ని యూదులు పరిరక్షిస్తారని స్వేచ్ఛా జీవులైన రైతులు వృత్తి పనివారు దాన్ని పోషిస్తారని ప్లేటో ఆశించాడు. అఖండ సత్యం ఉందన్న గాఢ నమ్మకం ప్లేటోకి ఉంది. దాన్ని వెంటనే పూర్తిగా సాధించవచ్చని నమ్మడమే విషాదకర అంశం. మానవ జీవితం రేఖా గణితం వంటిదన్న దృఢమైన నమ్మకం ప్లేటోకు ఉంది. మానసిక శారీరక శ్రమలకి మధ్య పేర్పాటు అఖండమైనదిగా, శాశ్వతమైనదిగా చేయబడింది. ప్లేటో యుద్ధం అన్నది అంతర్నిహిత భాగమని బోధించ నారంభించాడు. సహజ జంతు ప్రవృత్తి సమాజనికి విశిష్ట లక్షణమని ప్లేటో నమ్మాడు. ఇంట్లో మనుష్యుల మధ్య మనుషులకి, సమాజనికి మధ్య, మనుషులకి, తమకి మధ్య శాశ్వత యుద్ధం జరుగుతూ వుంటుంది అంటాడు. కళ రాజ్యపు మౌళిక అవసరాలకు లోబడి ఉండాలన్న ప్లేటో భావన. ప్లేటో తాత్విక విధానం పేరు, పేరు తరచు పరస్పర విరుద్ధ నిర్ధారణతో కుడి ఉంటుంది. ఆయన తత్వ శాస్త్రం సునిశిత విమర్శనా పధం.

ప్లేటో సూక్తులు:-

1. స్త్రీలు కూడా పురుషులు చేసే పనులను చేయాలనుకుంటే అలాంటి అభ్యాసం వారికి ఇవ్వాలి.
2. కనీస అవసరాలు అందని పరిస్థితులే తిరుగుబాటుకు కారణమౌతాయి.
3. శరీర సుఖాలు క్షీణించినప్పుడు కొద్ది సంభాషణలోనే అనువాదములు అధికమౌతాయి.
4. ఆత్మ తనలో తాను మాట్లాడుకోవడమే ఆలోచన.
5. ఎక్కడ చూసిన న్యాయవాడికి ఒక్కటే సూత్రం అవేంటంటే బలవంతుడిని రక్షించడమే.
6. దేవుడు దాని సత్యం, జీవితం దాని నీడ.
7. అజ్ఞానం అన్నీ దురదృష్టాలకు హేతువు.
8. ఏదో ఒకటి నేర్చుకోవడంకంటే అసలు పుట్టకుండా ఉండడమే మంచిది.
9. అవసరాలు నూతన భావాలను సృష్టిస్థాయి. అవి సృష్టికి మాతృకలు.
10. నేటి మానవుని కోరిక ఆరోగ్యముగా, సంతోషముగా జీవించడము మాని, భూగోళాన్ని జయించడం వైపు మళ్ళింది.
11. ధైర్యం ఉన్నవారు తమ సంకల్ప భావంతో ఏ పనినైనా సాధిస్తారు.
12. మనుషులు మనుషులను పాలించే కల ఉపన్యాసం.
13. ప్రేమలో మునిగినప్పుడు ప్రతి వాడు కళాకారుడే.
14. కవులు గొప్ప తెలివైన విషయాలను ఉద్రేక పరుస్తారు. వారి ఆలోచనలు వారికి కూడా అర్థం కావు.

15. ప్రేమించడం లో మోసం ఉంటుంది. పురుషుడుకైన/స్త్రీలకైనా మిగిలేది అదే.
16. రైతు తన పని చేసేటప్పుడు అస్తి నష్టాన్ని చూపడు.
17. జీవితంలో లోటు ఉండొచ్చు కానీ జీవితమే లోటు కాకూడదు.
18. సంకల్పం తోడైతే కలకుడా సార్థకం అవుతుంది.
19. వంద బలమైన చేతుల కంటే తెలివిగల ఒక బుర్ర మేలు.
20. ఏమి లేని ఎడారిలో ఆముదం చేట్టే మహా వృక్షం.
21. ఏ పనినైనా సమయ స్ఫూర్తితో చేస్తే విజయం తథ్యం.

**కలాం జీవితం – బోధనలు:-**

కలాం గొప్ప వ్యక్తి. గొప్ప మార్గదర్శకుడు. కలాం బాల్యంలో తండ్రి మనుషుల గురించి చెప్పిన మాటలు అతనిని కొత్త శక్తితోను, ఉత్సాహంతోనూ ముంచెత్తాయి. "మనుషులు ఎప్పుడైతే తను ఒంటరిగా ఉన్నట్టు భావిస్తారో అప్పుడొక సాహచర్యం కోసం వెతుక్కోవడం మొదలు పెడతారు. వాళ్లెప్పుడైతే ఇబ్బందుల్లో ఉన్నారో, అప్పుడల్లా తమకు సహాయంచేసే వాళ్ళకోసం వెతుకుంటారు. తామేదైన సంకటంలో చిక్కుకుండే దాన్నుంచి బయటపడవేసే వాళ్ళకోసం చూస్తారు. తిరిగి తిరిగి సంభవించే ప్రతి వ్యాకులత, ఆకాంక్షా, కొరికా తమకోసం తమదైన సహాయకుణ్ణి పొందుతాయి.

కలాం తండ్రి గారు కలాం ఇంటిమీద బెంగ పెట్టుకోవద్దని చెబుతూ అబ్దుల్ నువ్వు పైకెడగడానికి ముందుకు పోక తప్పదని నాకు తెలుసు. సముద్ర పక్షి తమకంటూ ఒక గూడు లేకుండా సూర్యుడికి ఎదురేగడం మనం చూడట్లేదా? నీ ఆశలు ఫలించే చోటికి పోవాలంటే నీ బాల్య స్థలం మీద బెంగ వాదులుకోక తప్పదు

అంటాడు. ఇయదురై సోలోమెన్ ఉపాధ్యాయుడు చెప్పిన సూక్తి వచనం "విశ్వాసంతో నువ్వు నీ విధిని కూడా తిరిగి రాయగలవు" అని కలాంలో ప్రేరణ

కలిగించాడు. కలాం నిరాశ చెందిన ప్రతిసారి తన తండ్రి మాటలు ఉత్తేజాన్ని కలిగించేవి. " ఇతరుల్ని అర్ధం చేసుకున్నవాడు విజ్ఞాని, కానీ తనని తను తెలుసుకున్నవాడే వివేకి. వివేకం లేని విజ్ఞానం ప్రయోజన శ్యూన్యం.

కలాం ఖలీల్ జీబ్రాన్ ని చదువుతుంటాడు. ఆయన వాక్యాలు గొప్ప వివేకంతో కూడి ఉంటాయి. "ప్రేరణ లేకుండా పెట్టిన రొట్టె చేదుగా ఉండటమే కాదు అది ఆకలిని సగమే తీరుస్తుంది.

**కలాంను ప్రేరేపించిన కవితాపంక్తులు:-**

"అన్ని రోజులకూ ఒక్కలనే సంసిద్ధుదివిగా ఉండు
నువ్వు దాగరపైనప్పుడు దెబ్బలకు ఓర్చుకో
సమ్మెటపైనప్పుడు దెబ్బమీద దెబ్బ తియ్యి"

ఇలియిటో "బోలు మనుషులు కవితా పంక్తుల్ని ఊతాకించే వాడు. కాలాన్ని గురించి

" ఆలోచనకి ఆచరణకి మధ్య
ఆవేశానికి ప్రతిస్పందనకి మధ్య
పడుతున్న నీడ అంటాడు".

ఆయన స్వయం పోషకత్వం, దేశాయి సామర్ధ్యం నిదానంగా ఒనగూడయి కానీ కష్టపడకుండా మాత్రంకాదు అని చెబుతాడు. బృంద సభ్యులు నా సహనానికి విసిగిపోలేదని అర్ధరాత్రి షిఫ్ట్ తర్వాత ఇలరాసుకున్నాడు.

"ఆదరంగా సహాసంగా సత్యంగా

క్షణ క్షణం సుధీర్గ దినంతర వెల్లదాకా
పనిచేసే హస్తలే సుందరాలు" అంటాడు.

నువ్వు ఒక జయశీల నాయకుడు కావాలంటే సంబదంతో దినం గడిచి పోయాక మరుసటి రోజుని కొత్తగా ఎదుర్కోవటానికి నిన్ను నువ్వు సన్నద్ధం చేసుకోగలిగి నప్పుదేనని గుర్తించు. రెండవ పద్దతి ఏంటంటే వ్యక్తి గత బాధ్యతపట్ల వ్యామోహం పెంచుకోవటం. వ్యక్తిగత సంతోషానికి రాచమార్గమేమంటే నిన్ను నిర్దేశిస్తున్న శక్తులకి నీ నిర్ధేశాలతో

-9-

సహకరించడమే. చురుగ్గా ఉండు. బాధ్యత తీసుకో. నువ్వు నమ్మిన వాటికోసం కృషి చెయ్యి. అలా చేయడం లేదంటే నివీధిని ఎవరికో అప్పగిస్తున్నవన్నమాట. పనిలో సక్రమంగా ముందుకు పోవాలని భావిస్తూ ఎమర్సన్ బ్రహ్మకవితలో ఈ మాట చెబుతాడు.

"వదిస్తున్నవాడు తను వదిస్తున్నాడునుకున్న వదించ బడుతున్నవాడు తాను వాదించబడుతున్నానుకున్న సూక్ష్మ అంశాల ఎరుక కాలగలేదనాలి వారికి నేను ఎన్నటికీ నిలిచేఉంటాను కొనసాగుతూ ఉంటాను. పునఃరాగమిస్తాను. కలాం తన కలలు సాకారం అయిన తర్వాత తన డైరీలో ఈ విధంగా వ్రాసుకున్నాడు.

" ఓ ప్రియ బావాల్లారా వెల్లిపోండి, నా ఆత్మనింక వేదించకండి. నా జాగ్రత్త రాత్రులు పనిలో గడిచి పోతాయి. నా సంబ్రాంట దినాలు రామేశ్వరం తీర స్మృతులతో నా స్వప్నా వీక్షన్ని వెంటాడుతున్నాయి అంటాయి. కలాం తనని తాను చెప్పుకుంటూ నేనొక తత్వవేత్తని కాదు. సాంకేతిక నిపుణ్ని మాత్రమే. నా జీవితమంతా రాకెట్లు తయారుచేయటాన్ని నేర్చుకుంటూనే గడిపాను. కలాం విమానం మీద నుంచి క్రిందికి చూస్తే బౌగోళిక దృశ్యాలు కనపడుతాయి అంటాడు.

వాటిని ఒక దాని నుంచి ఒకటి వేరు చేయటం చాలా కష్టం అంటాడు. నా జీవితం కూడా అటువంటి దృశ్యం అని చెబుతూ నా సందేశమో నా విలువ అటువైపు ఆయన శక్తి – ఇటు వైపు నా భయం ఒకదానిని ఒకటి పోల్చుకోవటంలో కనిపించే నా ముఖచిత్రం అంటాడు.

**పరిశోధనా లక్ష్యాలు** / ఉద్దేశాలు: → ఈ పరిశోదన వల్ల సత్యాన్ని పౌరులు ఆచరించటం ద్వారా సమాజంలో స్నేహ పూర్వక విశ్వాసం ఏర్పడి పర్స్పర సహకార ధోరణితో ఆటంకాలు లేని అభివృద్ధితో ఉన్నత స్థితిలోకి వెళ్తుండని గ్రహిస్తారు.

→ కొత్త ఆలోచనలు కొత్త అన్వేషణలు సమాజ ఉన్నత స్థితికి దోహదపడుతుందని గ్రహిస్తారు.

→ వస్తువుకి, పదార్థానికి, ఆలోచనకి, వివేకానికి, బావానికి, ఊహలకి, ఊహలకి ఉద్వేగాలకి గల తారతమ్యాలని ఈ పరిశీలన ద్వారా తెలుసుకుంటారు.

→ వాస్తవానికి ప్రపంచానికి అవాస్తవిక ప్రపంచానికి మధ్యగల తారతమ్యాలని తెలుసుకుంటారు.

→ మానవ సమాజనికి తత్వశాస్త్ర ములా సిద్దాంతాలు ఎంత అవశ్యకమో గ్రహిస్తారు. సత్యాన్ని ఆచరించే పాలకులు సమాజనికి అవసరమో తెలుసుకుంటారు.

→ నిరంకుశమైన పాలకుల వల్ల సమాజం ఎంత అధోగతి పాలవుతుందో గ్రహిస్తారు. న్యాయ చట్టాలు చేయడానికి, ఆచరించడానికి విజ్ఞాన, వివేకవంతుల సలహాలు, చర్చలు ఎంత ఆవశ్యకమో గ్రహిచగలుగుతారు.

→ యుద్ధం సమాజనికి ఎంత వినాశనాన్ని చేగుర్చుతుందో తెలుసుకుంటారు. సమాజ పాలనా వ్యవస్థలో విజ్ఞాన వంతుల పాత్ర నిర్వహించాల్సిన భాధ్యత ఎంత కీలకమో తెలుసుకుంటారు.

**ఊహ ప్రతిపాదన:-**

**ప్లేటో జీవతం – బోధనలు :-**

బాల్య జీవితం.

ప్లేటో-సోక్రటీస్

సత్యాన్వేషణ

సీసీలియాన్ నిరంకుశుడు డియోనిసియస్ సీనియర్.

అకాడమి.

జూనియర్ డియోనిసియస్ వికాసశీల నిరంకుశత్వం.

ప్రామాణిక శాస్త్రజ్ఞుడు ప్లేటో.

ప్లేటోనిక్ భావ వాదం.

ప్లేటో సంవాదాలు – భావాలు నాటకీయత.

నాటక పరిత్యాగం.

వాస్తవికతా భ్రమ

కల్పిత కధా స్రష్ట, ఊహా స్వర్గ విహారి ప్లేటో.

చివరి సంవత్సరాలు.

చివరి తత్వ శాస్త్రం.

**కలాం జీవితం – బోధనలు:-**

పరిచయం/ఉపోద్ఘాతం.

ప్రేరణ.

సృజన.

అవగాహన.

చింతన.

ఉపసంహారం.

**ముగింపు:**-నేటి సమాజంలో పాలనా వ్యవస్థలోని లోపాలను ఎత్తిచూపి ఆధునిక సమాజ గమనానికి అనుకూలమైన నూతన చట్టాలను, నూతన రాజ్యాంగ సవరణలను చేయాల్సిన భాధ్యతలనుంచి విజ్ఞాన వివేకవంతులు. నిరంకుశపాలకుల అడుగులకు మడుగులొత్తుతు సమాజనికి దోహదం చేస్తున్నారు. అది తగని పని. ప్లేటో తత్వ శాస్త్ర సిద్దాంతలు, భోధనలు జీవితాన్ని చదవడం ద్వారా విధ్యార్థుని, విధ్యార్థులలో నూతన శక్తివంతమైన ఆలోచనలు నూతన భావాలు, సామాజిక సృహ, విషయ అవగాహన స్పృజనాత్మక శక్తి అలవాడుతుంది. నేటి ఆధునిక విజ్ఞాన వివేకవంతులు, విలాసాలకీ, వినోదలకి, దగ్గరగా ఉంటూ, ఆదర్షాలకు దూరంగా ఉంటూ, సామాజిక స్పృహని విస్మరిస్తున్న పైనాన్ని మనం చూస్తున్నాము. అది ఎంతవరకు సమంజసమో వారికి తెలియాలి. ఈ జీవిత చరిత్రలని పరిశీలించటం ద్వారా అనేకమైన విషయాలు అవగతం అయ్యాయి. ఇంకా విస్తృతమైనటువంటి పరిశోధన చేయాల్సిన అవసరం ఎంతైనా ఉన్నది.

## References :(ఆకార గ్రంధాలు):

“ప్లేటో జీవితం బోధనలు”_ అలెక్స్ య్ లోసేవ్ & అజతహో – గోది

Republic – by Plato.
Statesman – by Plato.
Why Plato wrote – by Eric A Haveiock.
1.ఎ.పి.జె. అబ్దుల్ కలాం ఒక విజేత ఆత్మ కథ. తెలుగు అనువాదం వీరభద్రుడు .

2. Ignited Minds.
3.My Journey: Mans forming Dreams into Actions.
4. Turning points: A Journey through challenges.

# MKR GOVT. DEGREE COLLEGE

*(Accredited with B++ Grade by NAAC, ISO 9001-2015)*

**Affiliated to Mahatma Gandhi University**

**DEVARAKONDA, NALGONDA, TELANGANA**

# *A REPORT*

## *ON*

**STUDENT STUDY PROJECT ON VALUGODA SATYANARANANA SAHITYAM**

## Academic Year 2018-19

## *ORGANIZED*

## *BY*

# DEPARTMENT OF TELUGU

MKR ప్రభుత్వ డిగ్రీ కళాశాల
దేవరకొండ

**అంశం :-**

"వాలుగొండ సత్యనారాయణ సాహిత్యం"

తెలుగు స్టడీ ప్రాజెక్టు-2018-19

విద్యార్థి పేరు:- B. Sunitha
గ్రూపు - MPC (EM)
H.T.NO - 18044026441002

కలం.... నా కలం....
నేను మెచ్చిన కలం
ఇది నా బలం
ఊహాక్షరాల దళం
కలం... నా కలం....
దీని ఉదరానికి ఆహారం సిరాజలం
కలల్లోని కల్పలనలను కనుల ముందు
సాక్షాత్కరింపజేసే భావజాలం

ఇంత గొప్ప భావాన్ని మనకందించిన ఆ కవి ఎవరో తెలుసుకోవాలని ఉంది కదా!

ఒక మామూలు మధ్యతరగతి కుటుంబంలో వాలుగొండ భారతమ్మ వాలుగొండ సోములింగమ్ దంపతులకు 31-07-1972 తేదిన దేవరకొండ పట్టణంలో జన్మించిన ఓ సాహిత్య ఆణిముత్యం వాలుగొండ సత్యనారాయణ గారు

తన తల్లిదండ్రులకు మొదటి సంతానమైన సత్యనారాయణ గారికి 10 వ తరగతి నుంచే చదువుపై ఆసక్తి అంతగా ఉండేది కాదు. దానికి కారణం చుట్టూ ఉన్న పరిస్థితులు, కష్టాల కడలి, వీటిని ఎదురీదాలనే తరుణంలో డిగ్రీ ఫెయిల్. ఇక అంతటితో, ఎన్నో నైపుణ్యాలు ఉన్న వారు దర్జీగా పనిచేయడం మొదలెట్టారు. కానీ చదువుపై ఆసక్తి లేకపోతేనేం ఎంతో అందమైన దస్తూరి ఆయన సొంతం. తన చిన్నతనంలో తోటి స్నేహితులతో పోటీపడి రాస్తూ, కొత్త పేజీలు రాసి పాత పేజీలు చింపి తన దస్తూరికి మెరుగులు దిద్దుకునేవారు.

వాలుగొండ సత్యనారాయణ గారు; ఎవ్వరి మేధస్సుకు అందని ఊహాశక్తి ఆయన సొంతం అందుకే సాహిత్యమతంలోని కవికులంలో తనకంటూ ఒక స్థానాన్ని పొందాడు. దర్జీగా పనిచేస్తున్న రోజుల్లోనే తోటిస్నేహితులతో కలిసి పాటలు రాయడం మొదలు-పెట్టారు. అవన్నీ పేరడీలు కావడం విశేషం. కానీ వాలుగొండ వాలుగొండ గారికి ఏదైనా సొంతంగా, కొత్తగా చేయడం ఇష్టం

అందుకే తనే స్వతహాగా పాటలు రాసి తనే ట్యూన్ చేసేవారు. ఈ విధంగా పాటలపై, కవితలపై మమకారాన్ని పెంచుకున్నారు. అంతేకాదు వాలుగొండ సత్యనారాయణ గారు మంచి గాయకుడు, అని తన చుట్టూ ఉన్న వారు తర్ఫీదునిచ్చారు. కానీ తనలోని గాయకుని గానంతో ఆయన సంతృప్తిపడలేదు. ఇలాంటి తరుణంలో ఒక రోజు వారు కళాశాలలో రాసిన వ్యాసాన్ని చూసి వారి ఉపాధ్యాయురాలు తనలో ఉన్న అందమైన రాత-నైపుణ్యం, తెలివి, వాక్చాతుర్యం జీవితానికి పునాదులు అవుతాయి అని ఇచ్చిన ప్రోత్సాహం వారిలో ఏదో తెలియని తపనను పెంచింది.

ఈ క్రమంలో

సమతై, మమతై, చరితనై భవితనై
అక్షర యాత్రలో ఆగిన తీరుగా....
శాంతం నా స్వభావం, తృప్తేదాని యథార్థం
పాట నిత్యం అనుసరిస్తూ
పాటే తోడని గ్రహిస్తూ
పంతులునై ప్రతిక్షణం
పాఠాలన్నీ భోదించనా.....

అంటూ, విద్యోదయ ఉన్నత పాఠశాలలో తెలుగు ఉపాధ్యాయుడిగా

భాగస్వామ్యాన్ని పంచుకున్నారు. అదే సమయంలో డిగ్రీ కూడా పూర్తి చేసారు. వీరిలో దాగిన ఇంకో ప్రత్యేక నైపుణ్యం చిత్రలేఖనం, అందరూ వేయగలరు కానీ అందంగా వేయలేరు. ఎంతటి క్లిష్టమైన చిత్రాన్ని అయినా సులువుగా అందంగా గీయగలరు. వావిగొండ సత్యనారాయణ గారి ఈ నైపుణ్యం అందరికీ తెలిసింది మాత్రం ఆ పాఠశాల గోడలపై గీసిన బొమ్మలు, అర్థవంతమైన సూక్తులు, అంతేకాదు అందరికీ ఉపయోగపడాలనే ప్రత్యేకంగా గీసిన ఇండియా మ్యాప్ వీటితో పాటు పాటలు రాయడం, పాడడం కొనసాగుతూనే ఉంది వారిలో ఈ పాటల ప్రతిభను మాత్రం పాఠశాలలో జరుపుకునే గురుపూజోత్సవం సందర్భంగా....

పవిత్రబంధం సినిమాలోని అపురూపమైనదమ్మా ఆడజన్మ... అనే పాటకు పేరడీగా రాసిన

అతిపవిత్రమైన గురువు-ఈ అనుబంధం
ఏ జన్మకు వీడలేనిది ఈ సంబంధం
విద్యార్థి బ్రతుకులో విజ్ఞాన జ్యోతిగా
వెలుగుతూ ఉండదా ఎప్పుడూ....

అనే ఈ పాట ద్వారా తన చుట్టూ ఉన్న ప్రపంచానికి తెలియజేసారు.

ఇక ఇలా మొదలైన ఈ ప్రస్థానంలో ఎన్నో మజిలీలు. ఈ క్రమంలో విద్యార్థుల వీడ్కోలు పార్టీలకు పాటలు వారే స్వీయరచన చేసి వారికి పాఠశాలతో ఉన్న అనుబంధాన్ని ఆ పాటల్లో ఇమిడ్చి వాటిని మరుపురాని జ్ఞాపకంలాగా విద్యార్థులకు అందించేవారు నేను కూడా విద్యోదయ ఉన్నత పాఠశాలలోనే చదివాను. మా వీడ్కోలు సమావేశానికి కూడా వావిగొండ సత్యనారాయణ సార్ గారు మా కోసం ఓ పాట రాసారు అది

మబ్బుల దాగిన నీరే మరిగి—అలా చూస్తుంది
మా మది నిండిన ఈ బాధే కన్నీరై ప్రవహిస్తుంది
మమతలు పంచిన బడిలో---- ఒక మజిలీ పూర్తయింది
చక్కని భవితను కోరి---- తన ఎదతో వీడ్కోలంది----

నాకు తెలిసినంత వరకూ మా బ్యాచ్‌లో ఉన్న ప్రతి స్టూడెంట్‌కి ఖచ్చితంగా ఈ పాట గుర్తుంటుంది. అంత బాగా మాకు దగ్గరుండి ఆ పాటను నేర్పించి మాతో పాడించారు

ఆయన నేర్పిన పాటలే కాదు పాఠాలు మాకు గుర్తున్నాయి ప్రతి పాఠశాలలో, ప్రతి కళాశాలలో తెలుగు క్లాసయినా, తెలుగు మాస్టారును అయినా విద్యార్థులు అంతగా ఇష్టపడరు. కానీ ఒక ఉపాధ్యాయునిగా విద్యార్థులను ఆకర్షితులను చేయడం, ఒక తెలుగు మాస్టారుగా మమకారం కోల్పోతున్న మాతృభాషకు

మాతృగర్భ జనితమే ఈ తెలుగు
అనాది వారసత్వ భావత్రి వెలుగు
ఆదిమ కాలంలోన అనామిక జీవనంలోన
పశుపక్షుల కేకలలో ప్రకృతి పరవశంలోన
పలుకుతున్న ఆ భావమే పరవళ్ళను తొక్కుతూ----
నవ మానవ వికాసాపు భావ ప్రసారం రా--- అంటూ

ఉపకారం చేయాలనే తపన వాలుగొండ సత్యనారాయణ గారిలో ఎంతో ఎక్కువగా ఉంది. అందుకే పాఠం బోధిస్తున్న ప్రతిసారి కొత్త కొత్త విషయాల్ని మాకు అందించేవారు. అంతేకాదు ఎన్నో పద్యాల్ని అర్థవంతంగా కొత్త శైలిలో మాకు నేర్పించేవారు. వారి బోధనా శైలికి ఆకర్షితులమైన మేము వారిలాగా పద్యాల్ని నేర్చుకోవాలని తపించి ప్రయత్నించాం

మా ప్రయత్నం సఫలమైంది అనడానికి నిదర్శనం ఇప్పటికీ

అటజని కాంచె...., భ్రమందాకిని వల......, వంటి పద్యాల్ని కిను గుర్తుంచుకోవడం. పాటలు, పాఠాలే కాదు సాంస్కృతిక అంశాలపై రుచి అవగాహన కల్పించేవారు. ఎక్కడ ఏ కార్యక్రమం జరిగినా విద్యోదయ యాజమాన్యం, వాలిగొండ సత్యనారాయణ గారి ప్రత్యేక శ్రద్ధ, ప్రోత్సాహం విద్యార్థులకు తప్పక ఉండేది. అందుకే 2011 లో జాతీయ స్థాయిలో కౌమార విద్యపై నిర్వహించిన పోటీల్లో వాలోని మార్పు నవయువతకు నాంది అనే నాటికకు జాతీయ స్థాయిలో ప్రథమ స్థానం అందుకున్నారు ఈ నాటిక రూపకర్త వాలిగొండ సత్యనారాయణ గారే.

వాలిగొండ సత్యనారాయణ గారిలో దర్శి, కవి, గాయకుడు, ఉపాధ్యాయుడు మాత్రమే కాదు ఓ ఉద్యమకారుడు ఉన్నాడు. తెలంగాణ ఉద్యమ సమయంలో దేవరకొండ ప్రాంతంలో జరిగిన ప్రతి సభలో, సమావేశంలో, సమ్మెలో, వాలిగొండ సత్యనారాయణ గారు ఉన్నారు అలాగే విద్యోదయ కూడా ఉంది.

తెలంగాణ ఉద్యమంలో ఎంతో చురుకుగా పాల్గొనేవారు వాలిగొండ సత్యనారాయణ గారు విద్యార్థులకు పుస్తకంలోని పాఠాల్ని మాత్రమే కాదు జీవితపు పాఠాల్ని నేర్పారు. విద్యార్థుల్లో ఉద్యమానికి సంబంధించి ఎంతో చైతన్యాన్ని నింపారు ఈ తెలంగాణ ఉద్యమ సమయంలోనే ఎన్నో కవితలు, ఎన్నో పాటలు ఇలా ఇంకెన్నో.....

పాలగొండ సత్యనారాయణ గారి కలానికి ప్రోత్సాహన్ని అందించింది, వారి కవితను మొదటిసారిగా అందరికి వినిపించేలా చేసింది మాత్రం వారి గురువు, సాంస్కృతిక సాహితీ సమాఖ్య ప్రధాన కార్యదర్శి అయిన వనం చంద్రమౌళి గారు. ఇక ఇదంతా వీరి సాహితీ ప్రపంచం. ప్రతి మనిషికి ఒక సొంత ప్రపంచం ఉంటుంది అదే జీవితం. పాలగొండ సత్యనారాయణ గారు ఓ కెరటం, వారి జీవితంలో ఎన్నో సార్లు పడినా లేచారు. గమ్యాన్ని చేరాలని తపిస్తూ MATPT, T.T.C (craft) పూర్తి చేశారు. ప్రస్తుతం తెలుగుపండిట్‌గా, అలాగే విద్యోదయ ఇంగ్లీష్ మీడియం స్కూల్ H.M గా మరియు పార్ట్ టైం ఇన్‌స్ట్రక్టర్ (RVM) గా కూడా పనిచేస్తున్నారు. కానీ వారి గమ్యం సినిమాలకు పాటలు రాయాలి ఆ పాటల ద్వారా ఎంతో కొంత మంచిని అందించాలి. మరి ఆ గమ్యాన్ని చేరడం కోసం జరుగుతున్న ప్రయాణంలో పాలగొండ గారి కలం ఎన్నింటిపైనో స్పందించింది. వారి గమ్యాన్ని ఎదురీదడానికి చక్కని చుక్కాని లా ఉపయోగపడిన కలం పై స్పందించారు. అంతేకాదు వారి ఆ కలం

ఎన్ని జన్మల పుణ్యమో
అమ్మగా నువ్వుంటివో
రక్త మాంసములన్నిటి ముద్దగా నను కంటివో
ముద్దు రూపము నాకు ఇచ్చి ముచ్చటగా నను కంటివో

అంటూ అమ్మపై స్పందించింది. అలాగే

చిన్నప్పుడు నాన్నప్పుడు
తడబడు నా అడుగప్పుడు
కన్నా నేనున్నానని
నమ్మకమై నడిపినప్పుడు
ఆనాటి ఆ నడతే భవితకు బాటై నిలవగ
భాధ్యతకే భాధ్యతైన నాన్నకు పోటెవరురా అంటూ
నాన్నపై స్పందించింది . అలాగే
మట్టికి రూపము నిచ్చిన మహనీయుడెవరు
శిలన శిల్పమందని నిరూపించినదెవరు
ఎవరో..... తెలుసా.... ?
అతడే... అతడే... అతడే గురువు !
విద్యార్థి బ్రతుకున తరగని తెరువు — అంటూ గురువుపై
స్పందించింది. అలాగే......
అన్ని రంగాల్లోను అగ్రగామి అయినావు
అంతరిక్షాన నీవు ధ్రువతారవైనావు
వెన్నెల వంటి ఆడపిల్ల వన్నెలకే కాదని
వెన్నులో వణుకును పంచే వీరనారి నీవని — అగణితంగా
మహిళా ఖ్యాతిపై స్పందించింది. ఇలాగే
కరువు పై, వరదపై, ఖనిజసంపదపై
జీవజంతు జాలమంత జీర్ణించుకున్న అడవి
ప్రాణవాయువు నిచ్చి మనకు ప్రాణం నిల్పే పుడమి — అంటూ
ఆ అడవితల్లి పై స్పందించింది.

తెలంగాణా ఉద్యమంలో ఆహుతులు అయిన అమరుల త్యాగాలపై

ఉద్యమ వనాల పూసిన పూలు
వాడినా వికసిస్తాయి
రేపటి ఆశల పొద్దులై మా కళ్ళలో నిదురిస్తాయి.
అమరులు మా వీరులు మీ త్యాగాలు చిరస్మరణీయాలు

అంటూ స్పందించింది. మన తెలంగాణా మనకు ఇచ్చినప్పుడు బంగారు తెలంగాణా అంటూ స్పందించింది. ఆ తరువాత తెలంగాణా ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆసరాపై పండుటాకు ఆసరా అంటూ

ఆపదలో ఆసరా అందుకోరా సోదరా
పేదవాడి శ్వాసరా.....
ఇది అభివృద్ధికి బాసరా
పేదవాడి శ్వాసరా...... అంటూ ఈ విధంగా స్పందించింది

సాలుగొండ గారి కలం.

అలాగే కళ్యాణలక్ష్మి పథకంపై

పెళ్ళికాని కన్నె పిల్లలందరికీ ఆహ్లాదం
కన్నవారి ఆశయాల సాధనలో ఆనందం
పెళ్ళికూతుళ్ళ చింత చిరునవ్వుల సంఘర్షం
తెలంగాణ ప్రగతిలోన ఈ పథకం ఆదర్శం అంటూ

స్పందించింది.

చెరువుకు సాయం అంటూ

పల్లె పల్లెకు ప్రాణం నిండుకుండ చెరువు
తన గుండె మండి ఎండుతోంది
లేదు బ్రతుకు చెరువు ----- అంటూ రాసిన ఈ పాట

మిషన్ కాకతీయకు ఎంపికైంది.